# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 24, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో క్రీడరంగాల్లో రాణించాలి



౨లో.. కలెక్టర్ పమేల సత్పతి



# అర్హులను తేల్చేందుకు యాప్



2 లో..

ప్రభాతవార్త, కరీంనగర్ : ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలకు లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రజా పాలనలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన సంగతి తెలిసిందే స్వీకరించిన దరఖాస్తులన్నీ ఆన్‌లైన్లో నమోదు చేశారు. ఇప్పటికీ జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ప్రతి సోమవారము జరిగే ప్రజావాణి కార్యక్రమంలో ..

దరఖాస్తులను యాప్ లో ఫీడ్

ఇందిరమ్మ గృహాల కమిటీల ఎంపిక పూర్తి

పట్టణ ప్రాంత లబ్దిదారుల ఎంపికకు మరో యాప్

పకడ్బందీగా లబ్దిదారుల ఎంపికకు చర్యలు

సర్వే ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు

## బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు



కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు

పార్టీ ఫిరాయింపులు అనడం సరికాదు

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఇప్పటికీ బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేయలేదని కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వం తీసుకోలేదని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.చాలా జిల్లా కేంద్రంలో ఓ ప్రోగ్రాంలో బుధవారం ఎమ్మెల్యే సంజయ్ సంచనల వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల మండలం జాబితా పేరులో మారు గంగారెడ్డి హత్య జరగడం చాలా బాధకరమని... 2లో..

## హుజురాబాద్ మార్కెట్ కమిటీల దంగల్‌లో..

# ప్రణవ్ మార్క్..

2 లో..

జమ్మికుంట మార్కెట్ చైర్మన్‌గా.. పుల్లూరి స్వప్న..

హుజురాబాద్ మార్కెట్ చైర్మన్‌గా గూడురి రాజేశ్వరి..

కమలాపూర్ మార్కెట్ చైర్మన్‌గా తౌటం ఝాన్సిరాణి..

నేడో.. రేపో.. ఉత్తర్వులు జారీ..

ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత మోక్షం..







జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను ఏర్పాటు చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ నేడో.. రేపో.. ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం అందింది. గత రెండు సంవత్సరాలుగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం మొదలుకుని, నేటి వరకు మూడు మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలు లేకపోవడంతో, మార్కెట్‌లలో రైతులకు ఓ రకంగా అన్యాయం జరిగిందని చెప్పవచ్చు.

# అర్హులను తేల్చేందుకు యాప్

మొదటి పేజీ తరువాయి..

కూడా ఎంతో మంది ఇందిరమ్మ గృహాలకు దరఖాస్తులను అందజేస్తున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 గృహాలు, కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దరఖాస్తులను కూడా స్వీకరించింది ఇందిరమ్మ గృహాల కమిటీలను కూడా గ్రామ, పట్టణ స్థాయిలో ఎంపిక చేశారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించాల్సి ఉంది. భాగంగానే ఇందిరమ్మ గృహాల కమిటీలను ఎంపిక చేసి ప్రక్రియను ప్రారంభించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది.ఈ నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేసేందుకు ప్రభుత్వము ప్రత్యేక యాప్‌ను ప్రవేశ పెట్టింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వము ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు ఈ యాప్ ఉపయోగిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వంకూడా గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ గృహాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు, అర్హులైన లబ్ధిదారులను తేల్చేందుకు ఈ యాప్‌ను అర్హులైన లబ్ధిదారులను తేల్చేందుకు మరో యాప్‌ను ప్రవేశపెట్టనున్నారు. అర్హత ఉంటేనే దరఖాస్తు దారుడి ప్రక్రియ ముందుకు సాగుతుంది. లేని పక్షంలో డిలీట్ అవుతుంది.

ఈ యాప్‌ద్వారా త్వరలో అధికారులు సర్వే ప్రారంభించేందుకు సమయత్తమవుతున్నారు. అసలైన లబ్ధిదారులు ఎవరు అనేది యాప్ తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వము పేదలకు గృహాలు ఇచ్చేందుకు ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకము అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యాప్ రూపొందించింది. గృహాలు పొందే వారి వివరాలను అర్హతలను యాప్‌లో ఫీడ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుసరించాల్సి ఉంటుంది. ఇది ఇలా ఉండగా ప్రజా పాలనలో, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా ఈయాప్‌లో ఇక ఫీడ్ చేయనున్నారు. దరఖాస్తు దారుల వివరాలను యాప్‌లో పొందుపరచగానే పథకానికి దరకాస్తు దారులకు అర్హత ఉందో లేదో యాప్ వెంటనే తేల్చనుంది. యాప్ ఆధారంగా అర్హత ఉన్న దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకునేందుకు అధికారులు నిర్ణయించారు. వాటి ఆధారంగానే ఇందిరమ్మ గృహాల కమిటీల సభ్యులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హతలను పరిశీలిస్తారు ఆ తర్వాత అర్హుల జాబితాలను సిద్ధం చేస్తారు. యాప్లో పొందుపరచి కేంద్రానికి నివేదిస్తారు.

కేంద్ర ప్రభుత్వము కేవలము గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు గృహాలను కేటాయించేందుకు మాత్రమే ఈ యాప్‌ను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి పట్టణ ప్రాంతాల్లో కూడా అర్హులను తెరిచేందుకు మరో యాప్ను రూపొందించేందుకు ప్రయత్నిస్తుంది. అనంతరము కేంద్ర ప్రభుత్వ యాప్‌కు అనుసంధానం చేస్తారు. ఈ రెండు యాప్‌లలో పొందుపరిచిన వివరాలు కేంద్రానికి చేరుతాయి.యాప్ అర్హులైన లబ్ధిదారులని తేల్చిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక చేస్తారు.

గతంలో ఇందిరమ్మ గృహాలతో పాటు, డబల్ బెడ్‌రూమ్ గృహాల కేటయాంపులో కూడా అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వచ్చాయి. పలుచోట్ల ఆందోళనలు కూడా చేపట్టారు. నేటికీ డబల్ బెడ్‌రూమ్ గృహాలు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరుపయోగంగా ఉంటున్నాయి. చాలా చోట్ల పంపిణీ కూడా చేయలేదు. ఈ క్రమంలోనే విమర్శలు రాకూడదని ఉద్దేశంతో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు యాప్‌లను రూపొందించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల కేటాయింపుకు ప్రభుత్వము పకడ్బందీ చర్యలు చేపట్టింది. రెండు మూడు రోజుల్లో సర్వే ప్రారంభించినందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజాపాలనలో వేసుకున్న దరఖాస్తులను పరిశీలించనున్నారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వము 6 గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ గృహాల ఎంపిక విషయంలో పకడ్బందీగా వ్యవహరించనుంది.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు

మొదటి పేజీ తరువాయి..

సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి తన అనుచరులు ఎత్తే వెనుక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హస్తం ఉన్నదని అనడం సరికాదన్నారు.పార్టీ ఫిరాయింపులపై మాట్లాడడం సరికాదని గతంలో జీవన్‌రెడ్డి ఎన్టీఆర్ టిడిపి పార్టీలో మంత్రి అయి నాదెండ్ల భాస్కర్‌రావు పార్టీలోకి చేరి పార్టీ ఫిరాయించారని ఎన్టీఆర్‌కు ఏకాకిని చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు.హత్య రాజకీయాల ప్రోత్సహించడం సరికాదని,సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పనిచేయడం జరుగుతుందని ప్రజలు రాష్ట్ర ప్రజలు మాజీ సిఎం కెసిఆర్‌ను కాదని రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చారని హత్యా రాజకీయాలలో ఉండడం సరికాదన్నారు.స్వతంత్య్రం రాకముందే మా ఇంట్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడం జరిగిందన్నారు.మొట్టమొదటి 1952లో శ్రీరంగారావు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారన్నారు.తర్వాత చుక్క రావు రత్నకర్‌రావు ప్రజాపతిలో కొనసాగుతుండగా ఆ సమయంలో జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీలోకి రావడం జరిగిందన్నారు.ఇప్పటికీ బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేయలేదని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని పేర్కొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు పక్బందీగా నిర్వహించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త



రైతులు నష్టపోకుండా రైతులు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామని, కొనుగోలు కేంద్రాల నిర్వహణ పక్బందీగా చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. బుధవారం డిసిసిబి సమావేశ మందిరంలో జిల్లా సహకార శాఖ అధికారిణి నీరజ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జిలకు 2024-25లో నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్‌గా చెల్లించే క్రమంలో రైతులు మధ్యదళారులకు అమ్ముకోకుండా ఎక్కువ మొత్తం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందిని పెంచుకుని కేంద్రాల్లో సన్నరకం, దొడ్డు రకం వేర్వేరుగా ఏర్పాటు చేయడం జరు గుతుందని, అందుకు కేంద్రాల నిర్వాహకులు పక్బందీ ఏర్పాటు చేయాల్సి ఉందిగా సంబంధిత అధి కారులను ఆదేశించారు. ఒక్కో కొనుగోలు కేంద్రానికి ఒక్కో ఐడినెంబర్‌తో పాటు రైతు ఐడినెంబర్ వరంగల్ అని గన్నీలపై స్టెన్సిల్‌తో మార్కు చేయవలసి ఉంటుందని సన్నవడ్ల గన్నీకి ఎరుపు రంగు దారంతో, దొడ్డురకం వడ్ల గన్నీకి పచ్చరంగు దారంతో కుట్టి వేర్వేరుగా ఉండేలా చూడాలని అన్నారు. గన్నీ బ్యాగులు సరిపడా లేనట్లయితే ముందే గుర్తించి ఇండెంట్ పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అనురాధ, సివిల్ సప్లై అధికారిణి సంధ్యారాణి, కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

# హుజురాబాద్ మార్కెట్ కమిటీల దంగల్‌లో.. ప్రణవ్ మార్క్..

మొదటి పేజీ తరువాయి..

గత ఆరు మాసాలుగా ఎప్పుడెప్పుడ అని ఎదురుచూస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీల దంగల్‌లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ మార్క్... స్పష్టంగా కనిపిస్తున్నది. దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద కాటన్ వ్యవసాయ మాడల్ మార్కెట్‌గా పేరు గాంచిన, కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ 70 సంవత్సరాల చరిత్రలో దళిత సమాజిక వర్గానికి చైర్మన్‌గిరి పదవి దక్కలేదు. మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోస్టర్ విధానం ప్రవేశపెట్టడంతో, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మొట్టమొదటి దళిత మహిళ చైర్మన్‌గా వావిలాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పుల్లూరి సదానందం సతీమణి, మాజీ ఎంపిటిసి పుల్లూరి స్వప్న చైర్మన్‌గా నియామకం ఖరారు అయినట్లు పక్కా సమాచారం అందింది. ఇది ఇలా ఉండగా నియోజకవర్గ కేంద్రమైన హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి రోస్టర్ విధానంలో ఓసి మహిళ కావడంతో సీనియర్ కాంగ్రెస్ నేత గూడురి స్వామి రెడ్డి సతీమణి, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గూడురి రాజేశ్వరిని రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ మార్కెట్ చైర్మన్‌గా, నియామకం చేసినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం తెలియవచ్చింది.

గత 10సంవత్సరాల క్రితం కొత్త మార్కెట్ కమిటీగా ఏర్పడిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, బిసి సమాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత తౌటం రవీందర్ సతీమణి, తౌటం ఝాన్సీ రాణిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకం ఖరారు అయినట్లు పక్కా సమాచారం తెలియవచ్చింది. మూడు సామాజిక వర్గాలను సమతుల్యంతో ఆ పాలకవర్గాలలో వైస్ చైర్మన్‌లు, మార్కెట్ డైరెక్టర్లుగా అన్ని వర్గాల, అన్ని ప్రాంతాల, అన్ని సామాజిక వర్గాల వారికి ప్రాధాన్యత కల్పించినట్లు సమాచారం అందింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా ఎర్రం సతీష్‌రెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా ఎన్ తిరుపతి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా దేశిని ఐలయ్యగౌడ్‌ల నియామకం అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మూడు వ్యవసాయ మార్కెట్‌లకు నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్, కరీంనగర్ జిల్లా మంత్రి

పొన్నం ప్రభాకర్ గౌడ్, సీనియర్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుల దిశ నిర్దేశం మేరకు ఎవరి ఒత్తిడిలకు తలొగ్గకుండా సామాజిక న్యాయం దిశగా అడుగులు వేసి, అన్ని వర్గాల ప్రజలకు ఒడితల ప్రణవ్ న్యాయం చేకూర్చారని నియోజకవర్గంలో చర్చలు

బాహటంగా జరుగుతుండగా, రెండు సంవత్సరాలుగా మార్కెట్ కమిటీలలో పాలకవర్గాలు లేక నిర్వర్యమైపోయిన మార్కెట్‌లను రైతులకు మేలు జరిగే విధంగా, రైతులకు మోక్షం కల్గే విధంగా కొత్త పాలకవర్గాలు ముందుకు నడిపిస్తారని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో గత 30ఏళ్లగా పార్టీని పట్టుకుని ఉన్న సీనియర్‌లకు ఈ మూడు మార్కెట్ కమిటీల నియామకాలలో పెద్దపీట వేసినట్లు ప్రజల్లో చర్చ జరుగుతుంది.

# బాలికలు క్రీడల్లో ప్రతిభను చాటాలి

## -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త- సుబేదారి:

బాలికలు వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమైన ప్రతిభను చాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మహాత్మజ్యోతిపులే తెలంగాణ వెనుకబడిన తరగతి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మహాత్మజ్యోతిబాపూలే పాఠశాల అండర్-17 బాలికల క్రీడా పోటీల ప్రారంభోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య ముఖ్య అతిథిగా హాజరై ముందుగా మహాత్మజ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేల చిత్రపటాలకి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ క్రీడాజ్యోతిని వెలిగించ జిల్లా స్థాయి క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలకు చెందిన క్రీడాకారిణులు మార్చ్‌పాస్ట్‌ను నిర్వహించారు. క్రీడాకారిణులతో క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 18 పాఠశాలలకు చెందిన 600కు పైగా మంది విద్యార్థులు పాల్గొనడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. కమలాపూర్ పాఠశాలలో మూడు రోజుల పాటు జిల్లా స్థాయి క్రీడా పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తుండడం అభినందనీయమని తెలిపారు. వివిధ క్రీడాంశాలలో బాలికలు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. క్రీడల్లో బాలికలు క్రీడా స్ఫూర్తిని చాటాలని పేర్కొన్నారు. గత నెలలో ఇదే పాఠశాలలో హాస్టల్ నిద్ర చేసినప్పుడు విద్యార్థులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం తాను గమనించానని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుతెచ్చుకున్న నిఖిల్ జరీన్, దీప్తి, జీవంత్‌లను బాలికలు ఆదర్శంగా తీసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటి దేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలన్నారు. నిఖిల్ జరీన్‌కు ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపిడివో గుండె బాబు, మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్ వెంకటప్రసాద్, కమలాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్య, ఇతర పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఓదెల మల్లయ్య, తదితరులతో పాటు ఉపాధ్యాయులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




## సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను

## పకడ్బందీగా నిర్వహించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని బీసీ కమిషన్ చైర్మన్ సి.నిరంజన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయం నుంచి బీసీ కమిషనర్ సభ్య కార్యదర్శి బాలమాయదేవి అధ్యక్షతన గూగుల్ జూమ్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఇది అన్నివర్గాలకు చెందిన సర్వే అని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు సీఎం తెలియచేశారన్నారు. నవంబరు 2వ తేదీన ఉమ్మడి జిల్లాలోని హన్మకొండ కలెక్టరేట్‌లో పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు పాల్గొనే విధంగా ముందస్తు సమాచారాన్ని ఇచ్చి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. దరఖాస్తు చేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాటును ఇవ్వడం జరుగుతుందని వాటిని ఒక్కొక్కరు ఐదు సెట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అందుకు తగిన విధంగా హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాలలో సామాజిక, ఆర్థిక రాజకీయ విశ్లేషణ సర్వేపై అవగాహన పర్చాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ జనగామ జిల్లాకు చెందిన వివిధ సామాజిక వర్గాల వారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్‌ను సమగ్రంగా పూరించి ఐదుసెట్లను హన్మకొండ కలెక్టరేట్‌లో నవంబరు 2వ తేదీన సమావేశం ఉదయం 10గంటల నుంచి నాలుగు గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందని, దరఖాస్తులను బీసీ కమిషన్‌కు అందచేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో బీసీ సంక్షేమ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నను హతమార్చిన తమ్ముళ్ల అరెస్ట్

**- ఇంటి స్థలం వివాదంలో స్వంత అన్ననే హత మార్చిన తమ్ముళ్ళు**

**- డిఎస్పీ ఉమామహేశ్వర రావు**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో ఇంటి స్థలం వివాదం నేపథ్యంలో వల్లెపు సాయిలును హత్య చేసిన ఇద్దరు తమ్ముళ్లతో పాటు వారికి సహకరించిన మరొకరిని అరెస్టు చేసినట్లు డిఎస్పీ ఉమామహేశ్వరరావు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. సాయిలుకు ఆయన స్వంత తమ్ముళ్ళు అయిన చిన్ని, చందులతో ఇంటి స్థలం విషయమై, అలాగే అదే గ్రామానికి చెందిన గొల్ల సోమయ్యతో పొలం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయమై గతంలో మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో పాటు చిన్ని, చందులను బైండోవర్ చేశారు. దీంతో సాయిలుపై ఇద్దరు తమ్ముళ్లు సోమయ్య కక్ష పెంచుకొని సాయిలును హత్య చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఈ నెల 20న ఓబులాపూర్ గోదావరి వంతెన వద్ద సాయిలును చూసిన సోమయ్య, చిన్ని, చందులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. సాయిలును హత్య చేయాలని అప్పటికే మహారాష్ట్ర నుంచి చిన్ని తల్వారును కొనుగోలు చేసి తీసుకరాగా, ఇద్దరు కలిసి తల్వారుతో సాయిలు ఉన్న చోటుకు వచ్చారు. ఇద్దరు కలిసి తల్వారుతో సాయిలు మెడపై దాడి చేయడంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం ముగ్గురు కలిసి రెండు ద్విచక్ర వాహనాలపై పారిపోయారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ నిరంజన్‌రెడ్డి కేసు నమోదు చేశారు. నిందితుల కోసం సీఐ నిరంజన్‌రెడ్డి, మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్‌లు గాలిస్తుండగా బుధవారం మల్లాపూర్ కనక సోమేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్నట్లు సమాచారం రావడంతో అక్కడకు చేరుకొని ముగ్గురిని పట్టుకుని, వారి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్‌లు, తల్వారు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నింది తులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై కిరణ్‌కుమార్‌లను డిఎస్పీ అభినందించారు.






## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో కాంట్రాక్ట్ కార్మికుని మృతి

పాలకుర్తి, ప్రభాత వార్త:

కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ నందు కాంట్రాక్ట్ లేబర్ గా పనిచేస్తున్న మృతుడు సంధ్యవేణి గట్టయ్య బుధవారం తన సొంత గ్రామం అయిన గోపాల రావు పేటకు తన సొంత మోటార్ సైకిల్ పై బుధవారం వర్కర్స్ కాలనీ, బసంత్ నగర్ నుండి బయలుదేరి వెళ్తుండగా మార్గమధ్యలో జయ్యారం గ్రామ శివారుకు చేరుకునే సరికి తాను నడుపుతున్న మోటార్ సైకిల్ అదుపు తప్పి కింద పడిపోగా మృతుడు రోడ్డు పై పడి తలకు తీవ్ర రక్త గాయం అయి అక్కడికక్కడే చనిపోయాడు. మృతుని భార్య సంధవేన మల్లీశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

### అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన ఒల్లెపు మొగిలి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయి అధికారులు బుధవారం పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు మొగిలి ఇంట్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 17 ప్లాస్టిక్ సంచుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 11,600 రూపాయల విలువజేసే 4 క్వింటాళ్ల బియ్యాన్ని సివిల్ సప్లయి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ముత్తారం పోలీస్ స్టేషన్ మొగిలిపై సివిల్ సప్లయి అధికారులు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు.

### కుక్క కాటుతో ముగ్గురికి గాయాలు

కొనరావుపేట, ప్రభాతవార్త.







మండల కేంద్రంలో బుధవారం కుక్క కాటుతో ముగ్గురికి గాయాలు అయ్యాయి. స్థానిక ఉన్నత పాఠశాల ముందు కుక్కలు విద్యార్థిపై దాడికి పాల్పడ్డాయి. వాటిని వెళ్లగొట్టేందుకు ప్రయత్నించిన స్వీపర్ బొల్లె నర్సయ్యపై కూడా దాడి చేశాయి. పాఠశాలలో చదువుతున్న రాహుల్ తోపాటు రవళి, మరో ఇద్దరికి కూడా గాయాలు అయ్యాయి. కుక్కల దాడిలో గాయపడ్డ బాధితులను మెరుగైన వైద్యం కోసం సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా గ్రామంలో గత కొన్ని రోజులుగా కుక్కల బెడద తీవ్రంగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పసి కందును లక్ష రూపాయలకు అమ్మిన కసాయి తల్లి

**- లక్ష రూపాయలకు కొన్న జగిత్యాల చెందిన లక్ష్మి - ఇరువురిపై కేసు నమోదు - వేములవాడలో ఘటన**

వేములవాడ, ప్రభాతవార్త.





పసి కందును లక్ష రూపాయలకు అమ్ముకుంది

ఓ కసాయి తల్లి. ఈ ఘటన వేములవాడలో చోటు చేసుకుంది. బత్తుల శ్యామల అనే మహిళకు ఐదుగురు పిల్లలున్నారు. ఇందులో చిన్న పాప పది నెలల శిశువును ఇస్తానని తాగిన మైకంలో ఉన్న శ్యామల జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మితో ఒప్పుకుంది. దీనిపై మంగళవారం సిరిసిల్ల కల్లు మండువాలో వారిద్దరూ బేరసారాలు కూడా చేసుకున్నారు. ఈ మేరకు వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద లక్ష రూపాయలకు శ్యాల మవద్ద నుంచి లక్ష్మి పాపను కొనుగోలు చేయగా, 90వేల రూపాయలకు బాండ్ పేపర్ కూడా రాసుకున్నామని తెలిపారు. అనంతరం శ్యామల తన పాపను అపహరణ చేవారని వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో లక్ష్మి తన వద్ద డబ్బులు తీసుకొని పాపను తనకు ఇచ్చిందని తెలిపింది. తన వద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇప్పించాలని లక్ష్మి డిమాండ్ చేసింది. అయితే వేములవాడ పోలీసులు ప్రస్తుతం పాపను తల్లికి అప్పగించి, వారిద్దరిపై కేసు నమోదు చేశారు. దీనిపై విచారణ కొనసాగిస్తున్నారు.

### 27న జగిత్యాలలో జరిగే మాదిగ సన్నాహక సభను విజయవంతం చేయాలి

శంకరపట్నం, ప్రభాత వార్త:




శంకరపట్నం మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మాదిగల వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని మాదిగ నిరుద్యోగులు విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఈనెల 27న ఆదివారం జగిత్యాల పట్టణంలో మాదిగల ధర్మయుద్ధ సన్నాహక సదస్సు ను నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ మాదిగ యువకులు, నిరుద్యోగులు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం అంజిబాబు, నియోజకవర్గ ఇంచార్జీ కోడూరి మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆడెపు నర్సయ్య, తుంగ ఆంజనే యులు, నాయకులు కలికోట సమ్మయ్య, ఆడెపు రవి పాల్గొన్నారు.

### కష్టపడి చదివి ఉన్నత విజయాలు సాధించాలి

**ఇంటర్ విద్యా జిల్లా అధికారి వెంకటేశ్వర్లు**

ధర్మపురి, ప్రభాతవార్త :



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విజయాలు సాధించాలని ఇంటర్ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. ధర్మపురి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని సమస్యల్ని విద్యార్థులను అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రోత్సహించాలని అధ్యాపకులను ఆదేశించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జీ ప్రిన్సిపల్ రామయ్యతో సూచించారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్టీపీసీ బి టైప్ గేట్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ ఖలీమ్ (38) అనే వికలాంగుడు మృతి చెందాడు. ఖలీమ్ రాష్ట్ర మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఔట్ సోర్సింగ్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ, తన విధులు ముగించుకొని హనుమంతునిపేటలో ఉండే తన తల్లిని చూసేందుకు తన స్కూటీపై వెళ్తుండగా, ఉదయం 9గంటల సమయంలో ఎన్టీపీసీ బి టైప్ గేట్ వద్దకు రాగానే టిఎస్ 22టి 7806 నెంబర్ గల ట్రాక్టర్ డ్రైవర్ జహబే సబర్ ఎలాంటి సూచికలు లేకుండా నిర్లక్ష్యంగా రోడ్డుపై ట్రాక్టర్‌ను ఆపడంతో, ఖలీల్ వెనుక నుంచి ట్రాక్టర్‌ను ఢీకొట్టగా, మెడపై, చెవిపై, దవడపై, ఛాతిపై తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి అతన్ని తీసుకు వెళ్లగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ఫాహిమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎన్టీపీసీ ఎస్ఐ కె.సతీష్ తెలిపారు.

# కార్పోరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యనందించాలి

**- జిల్లా కలెకక్టర్ బి.సత్యప్రసాద్**

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యుత్తమ ంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ బాయ్స్, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌళిక సదుపయాలు తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు. పాఠశాలలో అన్ని వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని, ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఉపాధ్యాయులను ఆరా తీశారు.

**- ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి**

పట్టణంలోని బిలాల్‌పురలో ఎల్ఆర్ఎస్ అనధికార లే అవుట్ల క్రమబద్దీకరణ పనితీరును



ముందస్తు ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. పట్టణంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి, అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంజాయ్మెంట్ సర్వేపై రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**-రామగిరి మండలంలోని రాజాపూర్,బుధవారం పేట గ్రామాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్**

రామగిరి-ప్రభాతవార్త

బుధవారం పేట,రాజాపూర్ గ్రామాల్లో చేపట్టిన ఎంజాయ్మెంట్ సర్వేపై రైతులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగిరి మండలంలోని రాజాపూర్,బుధవారంపేట గ్రామాల్లో అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులు సరిచేయడానికి రామగిరి మండలం బుధవారంపేట,రాజాపూర్ గ్రామాలలో దాదాపు 700 ఎకరాల ఎంజాయ్మెంట్ సర్వే పూర్తి చేశామన్నారు. గ్రామంలో పూర్తి చేసిన ఎంజాయ్మెంట్ సర్వేపై రైతులు ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నా దరఖాస్తు ద్వారా



తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రైతుల అంగీకారంతో సర్వే నివేదిక ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు జారీ చేయుటకు గాను తహసిల్దార్,ఆర్డిఓ కు ఆదేశాలు జారి చేశారు.

## నూతన ట్రాన్స్ కో ఏఈ బాధ్యతల స్వీకరణ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక ట్రాన్స్ కో నూతన ఏఈ గా రజిత, సబ్ ఇంజనీర్ గా రమ్య శ్రీ లు బుధవారం బాధ్యతలు సేకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీలలో భాగంగా ఇక్కడ పని చేసిన ఏఈతో పాటు సిబ్బంది బదిలీ కాగా నూతనంగా విధుల్లో చేరిన సిబ్బంది పై ఇద్దరి అధికారులకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కుమారస్వామితో పాటు ఎఎల్ఎం రాజేష్, రాధకృష్ణ, భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారికి ఆత్మీయ సన్మానం

కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త



పట్టణంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బూర్ల లావణ్యకు కొడిమ్యాల మండలంలో కస్తూరిబ్బా గాంధీ పాఠశాలలో ప్రత్యేకాధికారిగా ఎంపికైంది. ఈ సందర్భంగా కోరుట్ల మండల వనరుల కేంద్రంలో ఆత్మీయ సన్మానం బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌రావు, శ్రీనివాస్, కృష్ణమోహన్, బారీ, సీఆర్పీలు గంగాధర్, దేవేందర్, కార్తీక్, మన్విత, జ్యోతి, సత్యనారాయణ, రాజేశ్వర్, శేఖర్, భాగ్యలక్ష్మి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

---

## ఎస్‌టియు మండల అధ్యక్షుడిగా మహమ్మద్ రజాక్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల ధర్మారం పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జమ్మికుంట మండల శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జమ్మికుంట మండలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎస్‌టియు జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులుగా ఎండి. రజాక్ పాషా, ప్రధాన కార్యదర్శిగా మేడుదుల నాగరాజు, ఆర్థిక కార్యదర్శిగా కుర్ర సమ్మయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా దేవునూరి రఘు, కార్యదర్శులుగా మహేందర్, విఎల్ఎం శ్రీనివాస్, రాజు, జిల్లా కౌన్సిలర్ గా పురుషోత్తమూర్తి, రాజమౌళి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా కోట శ్యాం కుమార్ వ్యవహరించారు. వీరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్ కి, ప్రధాన కార్యదర్శి కట్ట రవీంద్ర చారి కి నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన ఉప్పల రవి (35) అనే వ్యక్తి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పిఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతుడు రవి కుటుంబానికి దహన సంస్కారాలకు రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని పిఎంకే ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గిరవేణ రాజయ్య యాదవ్, కడవెరుగు సంపత్, తాటిగంటి వీరస్వామి, తాటిగంటి ఐలయ్య, గిరవేన గణేష్, గండి రంజీత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ - ఎస్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని టీజీ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఎండి.సజ్జనార్ ఆదేశాల మేరకు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ -ఎస్‌ను కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల వైద్యులు డాక్టర్ బోగ శంకర్‌చే ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ ఇది వరకు ఎండి ఆదేశాల మేరకు సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగికి హెల్త్ చెకప్ చేయడం జరిగిందని, ఉద్యోగితో పాటూ వారి జీవిత భాగస్వాములకు కూడా హెల్త్ చెకప్ చేయాలనే ఆదేశాలతో ఈ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం వైద్యులు బోగ శంకర్ ఉద్యోగులకు, వారి భాగస్వాములకు ఉద్దేశించి పలు ఆరోగ్య సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరెండెంట్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్‌మెన్, హెడ్ కానిస్టేబుల్, ఉద్యోగులు, జీవిత భాగస్వాములు పాల్గొన్నారు.

## బ్రిడ్జీలు, చెడిపోయిన రోడ్లు మరమ్మత్తులు చేయాలి

కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త



పట్టణంతో పాటూ పరిసర ప్రాంతాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు చెడిపోయిన బ్రిడ్జీలు, రోడ్లు మరమ్మత్తులు చేయాలని కోరుట్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మానుక ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతి కాలనీల్లో రోడ్లు గుంతలుగా మారి సరిగా లేకపోవడంతో నీరు నిలిచిన సందర్భాలు ఉన్నాయని, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. పట్టణంలో రోడ్లు బాగుచేయాలని, అసంపూర్తిగా ఉన్న సంగెం వాగు బ్రిడ్జీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, రైతు రుణమాఫీ కూడా చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీయంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో పలువురు లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారను. పట్టణానికి చెందిన సుమారు 42సీఎంఆర్‌ఎఫ్‌లకు గానూ రూ. కోటి 92వేల 5వందల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందించారు. అనంతరం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ సునీత మామ వేముల లక్ష్మీపతి ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రాల సిబ్బందికి శిక్షణ తరగతులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల సిబ్బందికి మండల ఐకెపి కార్యాలయంలో మార్కెటింగ్ టాబ్ ఎంట్రీ,ఐరీస్ వాడకంపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.ట్రైనర్ రాంరాజ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో ప్రతి రైతు నుండి ఆధార్ కార్డు,పట్టా పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను తీసుకొని రిజిస్టర్‌లో పేరు నమోదు చేసుకోవాలని దాని ద్వారా ధాన్యం ఎంత వచ్చింది,టాబ్‌లో సరిగా ధాన్యం వివరాలు,గన్ని సంచులు,కొనుగోళ్ళ తదితర వివరాలు నమోదు చేయడానికి ఆస్కారం ఉంటుందని,ఈసారి మొదటి సారిగా ఐరీస్ విధానంలో రైతుల ధాన్యం కొనుగోలు వివరాలు నమోదు చేయడం జరుగుతుందని,అంటే కేంద్రంలో మొదట రైతు ఇచ్చిన ఆధార్‌కార్డు ఆధారంగా అమ్మకం అయ్యాక చెల్లింపు నమోదు సమయంలో సంబంధిత రైతు కళ్లను ఐరీస్ పద్దతిలో నమోదు చేసిన తర్వాత ధాన్యం డబ్బులు వారి ఖాతాకు చెల్లింపులు చేయడం జరుగుతుందని కాబట్టి సిబ్బంది జాగ్రత్తగా నమోదు చేయాలని,ఇందుకోసం సిబ్బంది కేంద్రంలో రైతులకు అవగాహన రెగ్యులర్‌గా కల్పించాలని అన్నారు.అలాగే ప్రతి వానాకాలం సీజన్‌లో ప్రతి కేంద్రంకి సంబంధించి సివిల్ సైట్‌లో 16 రకాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని అలా చేసినప్పుడే అట్టి కేంద్రానికి లాగిన్‌లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఎపియం వి.గంగాధర్ మాట్లాడుతూ రూరల్ మండలంలో 17,అర్బన్ మండలంలో 05 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని,ఏర్పాట్లు పూర్తి చేసి కొనుగోలు ప్రక్రియ చేయాలని,సంబంధిత సిబ్బంది తమ పరిధిలో గల కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ళ పూర్తి చేయాలని తెలిపారు.సిసిలు బి.రవీందర్, పి.విద్యాసాగర్, బి.మరియ, పి.గంగారాం,సిబ్బంది పద్మ,సురేందర్, అశోక్, విఓఎలు, బికెలు,తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం చల్‌గల్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎఎంసి జగిత్యాల (చల్‌గల్) నందు జాయింట్ కలెక్టర్ రాంబాబు చేతుల మీదుగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.వరిదాన్యం ధర గ్రేడు ఎ రూ.2320,సాధారణం రూ.2300 కొనుగోలు ధరలుగా ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి రాంచందర్,డియం సివిల్ సప్లయస్ డిసిఎస్‌వో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ తిరుపతి నాయక్,డిటి సివిల్ సప్లయస్ వరప్రసాద్ మార్కెట్ కమిటీ కార్యదర్శి రాజశేఖర్,మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపిటిసిలు సంఘం వైస్‌చైర్మన్ సురేందర్,డైరెక్టర్‌లు కొక్కుల శంకరయ్య,నీలం లక్ష్మి నర్సయ్య,సంఘం కార్యదర్శి గాజంగి వేణు,సంఘం సిబ్బంది రాజేష్,మల్లేశం,నవీన్,అజయ్,నారాయణ,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మధువన్, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులతో శిష్యుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస గ్రామం ఉన్నత పాఠశాలలో 2002-03 బ్యాచ్ 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం రోజున తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు సూరజ్ శివశంకర్ జనార్ధన్ లింగయ్య వెంకటచారి రమేష్ నాగలక్ష్మిలను మెమోంటోలను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.తమతో చదివిన గంగారెడ్డి ఇటీవల బీర్‌పూర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా నియమితులు కాగా ఆయనను సన్మానించారు.గురువులు పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరింపులు పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు.బ్యాచ్‌లో ఒకరు గత సంవత్సరం చనిపోతే ఆర్థికసాయంగా రూ.50 వేలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేష్,రాజుకుమార్,రాజమల్లు,రవి,శ్రీధర్,నరేష్,సురేష్,శేఖర్,వినయ్,లక్ష్మి నారాయణ,రాధ లక్ష్మి,రజిత,సునీత,సుజాత గంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయండి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసలో యూత్ అధ్యక్షుడు బోనగిరి వంశీ,ఉపాధ్యాక్ష పొడేటి సునీల్,కుల సంఘ పెద్ద మనుషులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈనెల 27 జరుగు ఉమ్మడి జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయాలని కుల సంఘం పెద్ద మనుషులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం,ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యాక్షులు బోనగిరి కిషన్,తదితరులు పాల్గొన్నారు.



## అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ,స్థానిక సంస్థల పాఠశాలలో వెనువెంటనే పారిశుద్ధ్య కార్మికులను నియామకం చేయాలని అలాగే వారికి ఇచ్చే వేతనం ప్రభుత్వ ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెంబర్ 21,తేది 30.07.2024లో పొందుపరిచిన మార్గదర్శకాలను అనుసరించి అమలు చేయాలని పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బుడుమజ్జి సత్య ప్రసాద్‌కి ప్రాతినిధ్యం చేసిన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు,యాళ్ల అమర్నాథ్‌రెడ్డి.

## పలువురు కుటుంబాలకు పరామర్శించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ గ్రామంలో జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ వెల్దుర్తి గ్రామానికి చెందిన బొక్కల శంకర్ కాలుకు శస్త్ర చికిత్స జరుగగా వారిని పరామర్శించారు.అనంతరం రూరల్ మండల అంతర్గాం గ్రామ మాజీ ఎంపిటిసి సురేష్ తండ్రి చెన్నవేని ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.వెంట మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్‌గౌడ్ రూరల్ మండల సమన్వయ కమిటీ సభ్యులు పడిగేల గంగారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు రామకిషన్,గుడిసెల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు హరీష్,పొద్దుటూరి లింగారెడ్డి,వీరవేణి రాజంషఫీ,వీరవేణి సాయి,సూతారి,తిరుపతి,షేడల తిరుపతి,రాజేందర్,శేఖర్,రంజిత్ తదితరులున్నారు.

జగిత్యాల వార్త

## రోడ్డు ప్రమాదంలో బాధితునికి మాజీ మంత్రి పరామర్శ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మల్లన్నపేట గ్రామానికి చెందిన గర్వందుల శేఖర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త గర్వందుల వెంకన్న కుమారుడు గర్వందుల శేఖర్ గొల్లపల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒరగంటి రమణారావు ఉన్నారు.

## పలువురిని పరామర్శించిన వేముల సుభాష్

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కట్ట రజిత,సిరవేణి గంగవ్వ,పొలాస కోటేష్,రాయిల్ల భూమక్కలను ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్.నాయకులతో అడ్డగట్ల సుభాష్,రెంటం శ్రీధర్,గుర్రపు తిరుపతి,గుర్రపు రాజిరెడ్డి,గోలెం రాజేందర్,సిరవేణి కార్తీక్,గంట్యాల మని,కట్ట రాజు,గోలి నితిన్,కామటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు పునరుద్దరణ చేయాలని ధర్నా

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో కోమనపల్లి దొంకేశ్వర మారుమూల గ్రామం గ్రామానికి రావణ సౌకర్యం కోసం ఒకే ఒక బస్సు ధర్మపురి నుండి గతంలో ఉండేది.అయితే కరోనా సమయంలో రద్దు కావడం జరిగింది.గతంలో రద్దు కాబడిన బస్సులో పునాదిద్దాం అని హోమం పెట్టి దొంకేశ్వరం గ్రామ ప్రజలు డిపో మేనేజర్,జిల్లా కలెక్టర్‌కి గతంలో చాలాసార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని కానీ అందులో ఎలాంటి పురోగతి లేదు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉంది అని అందుకే కోమన్‌పల్లి సర్పంచ్ సీపతి రమేష్ ఆధ్వర్యంలో కోమన్‌పల్లి ప్రజలు,దొంకేశ్వర ప్రజలు అందరు కలిసి ఆరేపల్లి అడ్డదారి దగ్గర ధర్మపురి నుండి ఆరేపల్లి వెళ్లే బస్సును అడ్డుకొని ధర్నా చేశారు.దాదావు గంటన్నర పాటు రోడ్డుపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ఇబ్బందికరంగా మారడంతో బీర్‌పూర్ పోలీస్‌లు వచ్చి డిఎంతో మాట్లాడి ఒప్పించారు.ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల ప్రజలు మహిళలు వార్డు మెంబర్లు మాజీ సర్పంచ్ ఇతర సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి నర్సింగరావు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్‌పల్లి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి, సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. మండలంలోని వేంపేట గ్రామంలో మెట్‌పల్లి విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జువ్వాడి నర్సింగరావు, చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులకు సహాయ సహకారాలు అందించాలని, కొనుగోళ్ళు సజావుగా సాగేలా రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆకుల లింగా రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, తిరుపతిరెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



---

# శాంతి భద్రతల పరిరక్షణే పోలీసు శాఖ ప్రథమ లక్ష్యం

## - పెద్దపల్లి ఎసిపి గజ్జి క్రిష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



శాంతి భద్రతల పరిరక్షణే పోలీసు శాఖ ప్రథమ లక్ష్యమని పెద్దపల్లి ఎసిపి గజ్జి క్రిష్ణ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బుధవారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యార్థులను ఉద్దేశించి పోలీసులు విధి నిర్వహణలో చేసే కార్యక్రమాలు, అదేవిధంగా పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రిసెప్షన్ లిస్ట్ నుంచి మొదలు కొని వివిధ కేసులకు సంబంధించిన రిజిస్టర్లు, వివిధ కేసుల్లో నేరం చేసిన నిందితులు తప్పించుకోకుండా ఉండేందుకు లాకప్‌లో భద్రంగా ఉంచేందుకు వీలుగా లాకప్‌లు ఉపయోగపడుతాయని, పోలీసు హోంగార్డు సిబ్బంది నుంచి మొదలు కొని ఉన్నత స్థాయి డిజిపి అధికారుల హోదాలను ఎసిపి విద్యార్థులకు వివరించారు. పోలీసులు వినియోగించే ఎకే 47, కార్బన్, నైన్ ఎంఎం పిస్తోల్ గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశలో గురువులు నేర్పించిన పాఠశాలను శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అంతేగాకుండా నేటి సమాజంలో నిత్యం సైబర్ క్రైమ్ నేరస్తులు వివిధ మెసేజ్‌ల రూపంలో, అనేక గిఫ్ట్‌ల రూపంలో మెసేజ్‌లు పంపుతున్నారని, ఆ మెసేజ్‌లు వచ్చినప్పుడు మీరు కానీ, మీ తల్లిదండ్రులు కానీ ఆ మెసేజ్‌లపై క్లిక్ చేయకుండా తద్వారా ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని, అదేవిధంగా గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐలు కొండపాక ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ఎస్ఐ లక్ష్మణ రావు తదితరులున్నారు.

---

# మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిలో జిఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని నిర్వహించారు. మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించేందుకు మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని మొదటి, రెండవ బదిలీలో చేపట్టారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సింగరేణి సిఅండ్ఎండి సందేశాత్మక వీడియోను ప్రదర్శించారు. అనంతరం పవర్ పాయింట్‌ప్రజెంటేషన్ ద్వారా కమిటీ సభ్యులు వివిధ అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఎఐటియుసి గుర్తింపు సంఘం సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.స్వామి, మెనేజర్ మల్లేశం, ఏరియా ఇంజనీర్ రాందాస్, కమిటీ సభ్యులు ఆంజనేయులు, రాజన్న, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, సుధీర్ కుమార్ ఝా, హనుమాండ్లు, నాయిని శంకర్, ఉద్యోగులు, సూపర్ వైజర్లున్నారు.

# గోదావరిఖని వన్‌టౌన్‌లో ఓపెన్ హౌస్

గోదావరిఖని, ప్రభాతవార్త.

పోలీసు అమరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎ.ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ, గాంధీ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల విధులు, ఆయుధాల, పని తీరుపై, బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన స్నేహితులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని శ్రీరామ విద్యాలయంలో 2000 సంవత్సరంలో 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన కుక్క సరిత భర్త సురేష్ శనివారం గుండె పోటుతో మరణించింది. ఈ విషయం తెలుసుకున్న సరిత చిన్న నాటి మిత్రులు కరీంనగర్, హైదరాబాద్, లండన్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చి సరితకు 30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చి, సంతాపం ప్రకటించారు.



# నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఎన్టీపీసీ లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో రామగుండంకు చెందిన నిరుపేద మహిళ సుమతి ఇద్దరు పిల్లలు, తను అనారోగ్యంతో బాధ పడుతుండగా, వారి పరిస్థితిని తెలుసుకున్న క్లబ్ ప్రెసిడెంట్ కె.మంజూల, సొమారపు లావణ్య ఆధ్వర్యంలో 8వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్స్ సెక్రటరీ మంజూ, వైస్‌ప్రెసిడెంట్ రజిత, ఎస్.మంజూ, వారిజ, సాయిలీల, లక్ష్మి తదితరులున్నారు.

# గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు ప్రత్యేక శిక్షణ

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు సింగరేణి యాజమాన్యం, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అక్టోబర్ 23 నుంచి 26 వరకు శిక్షణ తరగతులు బుధవారం నుంచి ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ప్రారంభోపన్యాసం ఇవ్వగా, నాయకులు ఎల్.ప్రకాష్, వైవి.రావు, మడ్డి ఎల్లాగౌడ్, కూసన వీరభద్రం, వంగ వెంకట్, ఆరెల్లి పోషం, జిగురు రవీందర్, ఎం.రాంచంద్రా రెడ్డి, భాజీ సైదా, కె.మల్లికార్జున్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్లో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఇండియా వారి మైనింగ్ డివిజన్‌కు సంబంధించిన విధి విధానాలు, సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల యాజమాన్యంతో ఎలా వ్యవహరించాలో తదితర అంశాలపై నాయకులకు తర్ఫీదునివ్వనున్నారు. సింగరేణి అధికారులు, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాకు చెందిన లెక్చరర్‌లు పాల్గొన్నారు.

---

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్

భీమారం, ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లాలోని రాయి కల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన పుష్ప అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని వైద్యులు తెలుపగా బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ బక్కూరి నరేష్ స్వయంగా జగిత్యాలకు వెళ్లి రక్తదానం చేశారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ ఆపద సమయంలో రక్తదానం చేయడం వల్ల పేషెంట్ ఆరోగ్యం బాగవుతుందని అలాగే రక్తదానం చేసినవారి ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. బక్కూరి నరేష్‌ను పేషెంట్ బంధువులు, హాస్పిటల్ సిబ్బంది పలువురు అభినందించారు.

# పోలీస్ అమర వీరుల సంస్మరణంలో 20 మంది రక్తదానం

## -ఎస్సై బండి రాజేష్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 20 మంది మిత్రులు పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం రోజున కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేసినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. ఇందులో చిగురుమామిడి వార్త వాట్సప్ గ్రూప్ నుండి 16 మంది మిత్రులు రక్తదానం కార్యక్రమంలో పాల్గొని తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయుటలో సహకరించిన ర్తకదాతలకు పోలీస్ శాఖ నుండి ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు. వార్త గ్రూప్ సభ్యులు గుజ్జుల తిరుమల్‌రెడ్డి, గంప చంద్రశేఖర్, కానిగంటి సత్యనారాయణరెడ్డి, భూపతి చెన్నారెడ్డి, దుడ్డెల లక్ష్మీనారాయణ, తాటికొండ అభిషేఖర్‌రెడ్డి, పిట్టల తిరుపతి, మానేటి మురళి తదితరులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయడం చాలా సంతోషంగా ఉన్నదని వారు అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ దూస రాజశేఖర్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని, గజసింగవరం, ముస్తాఫనగర్ గ్రామాలలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొమిరిశెట్టి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా ముఖ్య అతిధిగా నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పాల్గొన్నారు. ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కేడీసీసీబి ముఖ్య కార్య నిర్వహణ అధికారి సత్యరానాయణరావు, జీఎం శ్రీధర్, రియాజ్, బ్యాంక్ మేనేజర్ ముద్దం శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు రామాంజనేయగౌడ్, డైరెక్టర్లు మల్యాల రాజువీర్, అంజిరెడ్డి, మద్దుల రమణ, మల్లారెడ్డి, బోయిని నర్సయ్య, చెరుకూరి మురళి, కార్యదర్శి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పర్శరాంలు, బండ రమేష్‌లతో పాటు పలువురు రైతులు పాల్నొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రైతులు పండించిన పంట ప్రతిగింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 22,10వార్డులలో మున్సిపల్ పేదరిక నిర్మూలన సంస్థ సిరిసిల్ల వారి అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ధాన్యం ప్రభుత్వ నింబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ మద్దత ధర పోందాలని అన్నారు. రైతులు దళారులను నమి మోసపోవద్దని అన్నారు. వార్డు కౌన్సిలర్లు బొల్గం నాగరాజు, బుర్ర లక్ష్మి, మార్కెట్ యార్డు చైర్మన్ వేలుమల స్వరూప, కాముని వనిత కల్లూరి లత, మదు, నాయకులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో కుప్పకుప్పలుగా ధాన్యం రాశులు

**- కొనుగోల్లు జరుగక గగ్గోలు పెడుతున్న రైతన్నలు**

**- అడపా దడపా వర్షాలకు అవస్థలు పడుతున్న అన్నదాత**

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఖరీఫ్ ధాన్యాన్ని రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగ ప్రకటిస్తూ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తోంది. ఇంత వరకు బాగానే ఉంది. ప్రారంభించిన కేంద్రాల్లో కొనుగోళ్లు జరగక రైతులు గగ్గోలు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో సొసైటీ, ఐకెపి ఆధ్వర్యంలో ఇప్పటికే 20 కేంద్రాలను ప్రారంభించారు. మండలానికి చెందిన పలువురు రైతులు ఎంతో ఆశతో తమ ధాన్యాన్ని అమ్ముకొనేందుకు ఆయా కేంద్రాలకు పక్షం రోజుల క్రితం నుంచి తరలించిన ధాన్యం రాశులుగా పోసి ఆరబెట్టి సిద్ధం చేశారు. కానీ కాంటాలు జరగక కొనుగోళ్లు జరగని పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ధాన్యాన్ని 15 రోజుల నుంచి కుప్పకుప్పలుగా పోసి రైతులు ఆరబెట్టారు. అడపాదడపా వచ్చే వర్షంతో ధాన్యం తడవకుండా అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. అరకొర వసతులతో ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద ప్లాస్టిక్ కవర్లు కప్పి ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు. ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్న కాంటాలు జరగడం లేదు. మండల కేంద్రంలో ఐకెపి, పాక్స్ కొనుగోలు కేంద్రాలు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించినా కూడా ధాన్యం కొనుగోళ్లు జరగని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

## వెంటనే ధాన్యం తూకం వేయాలి

**-గొట్టే రామచంద్రం బిజెపి మండల అధ్యక్షుడు**

మండలంలోని అన్ని గ్రామాలో ధాన్యం రాశులు కుప్పలు కొనుగోలు కేంద్రాల్లో నిండిపోయాయి. నామమాత్రంగా అధికారులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కానీ కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తూకం వెయ్యట్లేదు. రైతులు నానా అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం వేయకున్న పంట దిగుబడి కొనుగోలు చేయాలని అన్నారు. రైతు బంధు, రుణ మాఫీ చేసి తక్షణమే ధాన్యం తూకం వేయాలి.

# పట్టణ పరిశుభ్రత ప్రధాన లక్ష్యం

**ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

పట్టణ పరిశుభ్రత ప్రధాన లక్ష్యమని ప్రతిరోజు తడిచెత్త, పొడిచెత్త సేకరించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో వివేకానంద మినీ స్టేడియంలో జగిత్యాల పురపాలక సంఘానికి చెందిన 9 నూతన స్వచ్ఛ ఆటోలను జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సహకారం తోనే పట్టణ పరిశుభ్రం, జగిత్యాల మున్సిపల్‌పై ఒత్తిడి, పనిభారం పెరిగిందని, ప్రజలు సరైన పద్దతిలో తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి అందజేయాలని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల జగిత్యాల పట్టణం లక్ష్యానికి గురైంది. సరైన మాస్టర్ ప్లాన్ లేదని అధికారు, ప్రజాప్రతినిధులు పట్టణాన్ని పరిశుభ్రంగా పచ్చదనంగా ఉండేలా చూడాలని అన్నారు. పట్టణ పారిశుద్ధ్యం కార్మికులకు ఐఎంఎ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం ఉందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ చిరంజీవి, డిఈ యాదగిరి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండోను సందర్శించిన నాబార్డ్ అధికారుల బృందం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాన్ని నాబార్డ్ అధికారుల బృందం బుధవారం సందర్శించారు. నాబార్డ్ ఎజీఎం అభిషేక్, అప్సద్, బోస్టన్ గ్రూప్ ఇండియా ప్రతినిధి అర్యన్‌లు సందర్శించారు. వారితో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని సహకార సంఘాలు రైతులకు ఉత్తమమైన సేవలు అందిస్తున్నాయని తెలిపారు. లాభాల్లో కొనసాగుతున్న సంఘాల పనితీరు, దీర్ఘకాలిక ప్రణాళికలు నాబార్డ్ అధికారులకు ఈ సందర్భంగా వివరించారు. సమావేశంలో జిల్లా కేంద్ర బ్యాంక్ సీఈఓ సత్యనారాయణరావు, ప్యాక్స్ డెవలప్‌మెంట్ సెల్ మేనేజర్ సత్యనారాయణ, జీఎం శ్రీధర్, రియాజ్, జిల్లా నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# గల్ఫ్ మృతుల ఎక్స్‌గ్రేషియాకు రూ.6 కోట్ల 45 లక్షల విడుదల

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

2023 డిసెంబర్ 7 నుంచి ఇప్పటి వరకు గల్ఫ్‌లో 160 మంది తెలంగాణ కార్మికులు మృతి చెందినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు కోసం తెలంగాణ ప్రభుత్వ జిఎడి ఎన్నారై విభాగం ఈనెల 21న రూ.6 కోట్ల 45 లక్షలను 15 జిల్లాల కలెక్టర్లకు విడుదల చేసిందని, టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్‌కుమార్, కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద బీంరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. నిధుల విడుదలకు సహకరించిన టిపిసిసి అధ్యక్షులు బి. మహేష్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితర ప్రజాప్రతినిధులకు అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ మృతుల సంఖ్య ఆధారంగా నిజాంబాద్ జిల్లాకు రూ.1 కోటి 75 లక్షలు, జగిత్యాలకు రూ.1 కోటి 40 లక్షలు, రాజన్న సిరిసిల్లకు రూ.60 లక్షలు, నిర్మల్‌కు రూ.50 లక్షలు, కామారెడ్డి, కరీంనగర్, మేడ్చల్, ఆదిలాబాద్, హన్మకొండ, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మెదక్ జిల్లాకు రూ.20 లక్షల చొప్పున నిధులు విడుదల చేశారని వారు తెలిపారు.

# ఆత్మీయ వీడ్కోలు సమావేశం

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామంలో గల 12 సంవత్సరాలుగా పనిచేసి వేరే పాఠశాలకు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు రేకులపల్లి యువకులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. గత 12 సంవత్సరాలుగా రాజేష్ అనే ఉపాధ్యాయుడు చందన ఉపాధ్యాయురాలు 3 సంవత్సరాలు నుండి రేకులపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల పనిచేస్తూ విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేస్తూ మంచి సేవలను అందించారు. వారి సేవలకు గుర్తింపుగా వారు చేసిన సేవలు మర్చిపోలేవని, యువత చివరగా వీడ్కోలు పలుకుతూ ఘనంగా సన్మానించారు. శనిగారపు గంగాధర్, జాడి నగేష్, జాడి మల్లేష్, బౌథ్ వెంకటేష్, బోరుకాని రాజయ్య, సునారి మోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రభుత్వ జనరల్ అసుపత్రి వైద్యుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్ల కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాన జీజీహెచ్ ఖాళిగా ఉన్న పలు వైద్యపోస్టుల కాంట్రాక్టు పద్దతిలో భర్తి చేసేందుకు బుధవారం కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోమ్మిది మంది హాజరుకాగా కలెక్టర్ అధ్యక్షతన ముగ్గురిని ఎంపిక చేసినట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ లక్ష్మినారయణ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో డిఎంహెచ్‌వో వసంతరావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినారయణ, తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టుకు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని గాంధినగర్, నేహ్రునగర్, సుభాష్ నగర్, అంబేద్కర్ నగర్, శాంతినగర్ ప్రవహించే ప్రధాన మురికి కాలువ కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని చెడిపోవడంతో మురికి నీటి ప్రవాహానికి కొత్త కల్వర్టుకు భూమి పూజ బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ 14లక్షల రుపాయల జనరల్ నిదులతో కేటాయించి కల్వర్టు నిర్మించుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడం కొసం సిరిసిల్ల మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దార్నం అరుణ, సెస్ డైరెక్టర్ లక్ష్మినారయణ, గడ్డం చందన, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట సింగల్ విండోను సందర్శించిన నాబార్డ్ ఎజిఎం

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ఎల్లారెడ్డిపేట సింగల్ విండో కార్యాలయాన్ని బుధవారం నాబార్డ్ ఎజిఎం అభిషేక్ (ముంబాయి), ఎజిఎం నాబార్డ్ ఆఫ్సద్ (హైదరాబాద్), బోస్టన్ గ్రూప్ ఇండియా ప్రతినిధి ఆర్యన్, జిల్లా కేంద్ర బ్యాంక్ సిఈవో సత్యనారాయణ, ప్యాక్స్ డెవలప్‌మెంట్ సెల్ మెనేజర్ సత్యనారాయణ, కెడిసిసి జనరల్ మెనేజర్ శ్రీధర్, రియాజ్, నాబార్డ్ జిలా డిడిఎం జయప్రకాష్ సందర్శించారు. రైతులకు సహకార సంఘం అందిస్తున్న వివిధ రకాల సేవలు, లోన్స్ వివరాలు, వ్యాపార కార్యక్రమాల గురించి సంఘ అధ్యక్షులు గుండారపు కృష్ణా రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నాబార్డ్ నుంచి ఇంకా సంఘ బలోపేతానికి ఎలాంటి సహకారం కావాలో అడిగి తెలుసుకున్నారు. సంఘం అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, సంఘ బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

## - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త :

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మత్స్యకారుల సంక్షేమానికి కేసీఆర్ పెద్ద పీట వేశారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేపపిల్లలను ఆలస్యంగా పంపిణీ చేయడం వారి పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనం అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఎద్దేవా చేశారు. మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట పెద్ద చెరువులో చేపల పెంపకానికి గంగపుత్రులకు ప్రభుత్వం నుంచి వచ్చిన చేప పిల్లలను బుధవారం ఎమ్మెల్యే సంజయ్ గంగపుత్రులతో కలిసి చెరువులో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపలు పట్టే వృత్తిపై ఆధారనపడి బతికే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, మత్స్యకారులు ఆర్థికంగా బలపడానికి చేపపిల్లలు ఉచితంగా ఇవ్వడం ప్రతి జూన్ నెలలో ప్రారంభించిందని, మత్స్యకారులకు ఉచితంగా వాహనాలను అందించారని పేర్కొన్నారు. కాళేశ్వరం నీళ్లతో చెరువులు కళకళాలాడుతున్నాయని, జూన్ నెలలో విడుదల చేయాల్సి నటువంటి చేప పిల్లలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అక్టోబర్‌లో విడుదల చేయాల్సి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అసమర్థతకు ఇది నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, మత్స్యశాఖ జిల్లా అధికారి విజయ, మున్సిపల్ కమిషనర్ మోహన్, డీసీఎమ్ఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్, కౌన్సిలర్లు, గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కట్ట మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి పరచండి

## - పెద్దపల్లి ఎమ్మెల్యేకు చింతకుంట విజయ రమణా రావుకు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని మిని ట్యాంక్ బండ్ ఎల్లమ్మ చెరువు సమీపంలోని శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం వినతి పత్రం అందజేసి కోరారు. ఆలయం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణం చేయాలని, స్టీల్ రెలింగ్, చెరువు నీళ్లు గుడి సైడ్ రాకుండా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేయాలని కోరారు. వినతి అందించిన వారిలో ఆలయ కమిటీ నిర్వహకులు బొద్దుపల్లి శ్రీనివాస్, గండు రంగయ్య, మున్సిపల్ కౌన్సెలర్లు బూతగడ్డ సంపత్, పోతని పురుషోత్తం, దొడ్డుపల్లి జగదీష్, చంద్రగిరి రవి, నాయకులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్.రాజయ్య, నూగిల్ల మల్లయ్య, తాడూరి శ్రీమాన్, శ్రీకాంత్, బొద్దుపల్లి అశోక్, ముకెర సంపత్, దొడ్డుపల్లి చంద్రశేఖర్, బొద్దుపల్లి వెంకటేశం, గుడికందుల శ్రీనివాస్, కంది మారయ్య తదితరులున్నారు.

# ఇంఛార్జ్ జడ్జికి వీడ్కోలు పలికిన న్యాయవాదులు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

గత ఏడాదిన్నార కాలంగా మెట్‌పల్లి సబ్ కోర్టుకి ఇంఛార్జి సీనియర్ సివిల్ జడ్జీగా సేవలు అందించిన కంచె ప్రసాద్‌ను బుధవారం న్యాయవాదులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో అధ్యక్షులు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన సీనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు ఎదుర్కొన్న అనేక రకాల సమస్యల్ని వారు అలవోకగా పరిష్కరించారని అన్నారు. అనంతరం సివిల్ జడ్జీ నారం అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సీనియర్ సివిల్ జడ్జీ గారు భవిష్యత్తులో జిల్లా జడ్జీగా పదోన్నతి పొంది మరిన్ని న్యాయసేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సీనియర్ సివిల్ జడ్జీ కంచె ప్రసాద్ మాట్లాడుతూ మెట్‌పల్లి బార్‌కి మరియు కోర్టుకి చారిత్రాత్మక నేపధ్యం ఉందని, ఇలాంటి కోర్టులో మొదటి ఆఫీసర్‌గా పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకటనర్సయ్య, రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్, కుమారం శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, చాప కిషోర్, గడ్డం శంకర్‌రెడ్డి, కంతి మోహన్‌రెడ్డిలు సీనియర్ సివిల్ జడ్జీ చేసిన సేవల్ని కొనియాడారు. అనంతరం వారిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, ఏజీపి అబ్దుల్ హఫీజ్, న్యాయవాదులు మగ్గిడి నర్సయ్య, తులసి స్రవంతి, మామిడిపల్లి విజయలక్ష్మి, శ్రావణి, మెట్‌పల్లి, కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్ఓసి చెక్కులు అందించిన ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన మార్గం భూదేవి, ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన సాయికుమార్‌లకు ఎల్ఓసి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బుధవారం వారికి అందజేశారు. భూదేవికి మంజూరైన 1,50,000/-, సాయికుమార్‌కు మంజూరైన రూ. 2 లక్షల విలువగల ఎల్ఓసి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# 20వ వార్డులో అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

పట్టణంలోని రామ్‌నగర్ 20వ వార్డులో ఓ వ్యక్తి మున్సిపల్ చట్ట ప్రకారం వేసిన రోడ్లను ఆక్రమించి అక్రమ భవన నిర్మాణం చేస్తున్నాడని బిజెపి నాయకులు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టి. మోహన్‌కు వినతి పత్రం అందించారు. స్వయంభు హనుమాన్ దేవాలయం తూర్పు వైపున 45 ఫీట్ల, దక్షిణం వైపున 30 ఫీట్ల రోడ్డు లేకుండా, సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు చెందిన భూమిని కూడా ఆక్రమంగా ఆక్రమించి భవన నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. కబ్జా చేసిన భూమి ఎస్సారెస్పీ డి-3జి బఫర్ జోన్ కెనాల్‌కు చెందిన భూమిని కబ్జా చేసిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని తక్షణమే ఇంటి నిర్మాణ పనులను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు బొడ్ల నాగేష్, మెట్‌పల్లి పట్టణ కన్వీనర్ సుంకెట విజయ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, గోపినవేణి గంగాధర్ పాల్గొన్నారు.



# జోగాపూర్‌లో పాఠశాల రహదారి వివాదం

## - ఇరు వర్గాల రాస్తారోకో

## - పోలీసుల జోక్యంతో ముగిసిన వివాదం

చందుర్తి, ప్రభాతవార్త:

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే రహదారి వివాదానికి దారి తీసింది. పాఠశాలకు సిసి రోడ్డు లేకపోవడంతో ప్రతి వర్షాకాలం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి నిర్మాణానికి ప్రభుత్వం ఆరు లక్షల 50వేల రూపాయల నిధులు మంజూరు చేయగా, బుధవారం రోడ్డు పనులు ప్రారంభిస్తుండగా, రోడ్డు మార్గంలో తమ వ్యవసాయ భూమి పోతుందని, ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు రహదారి నిర్మాణాన్ని బుధవారం అడ్డుకున్నారు. మహిళా రైతు ఐలవ్వ ఏకంగా రోడ్డుపైనే పడుకొని ఆందోళన చేపట్టింది. విషయం తెలుసుకున్న సిఐ వెంకటేశ్వర్లు, రుద్రంగి ఎస్ఐ అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని, రాస్తారోకోలను విరమింప చేయించారు. ఇది ఇలా ఉండగా, రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు, విద్యార్థులు కూడా ఆందోళనకు దిగారు. పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది.



# పోలీస్ విధుల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

## - ఎస్సై గొల్లపల్లి అనూష

చొప్పదండి ప్రభాతవార్త:

పోలీస్ విధుల నిర్వహణపై విద్యార్థులకు కనీస అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. ఈ మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వహించగా గీతా విద్యాలయం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు తమ విధులను ఏ విధంగా నిర్వహిస్తారు వచ్చిన ఫిర్యాదుల స్వీకరణ కేసుల నమోదు లాంటి విషయాలపై విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి రికార్డులు ఉంటాయి, పోలీసులు ఉపయోగించే ఆయుధాలు వాటి పనితీరు ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానంతో వచ్చిన నూతన ఆయుధాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. డయల్ 100 ఏవిధంగా ఉపయోగించాలి ఎందుకోసం ఉపయోగించాలి అనే అంశాలపై అవగాహన కల్పిస్తూ వారి సందేహాలను నివృతి చేశారు. పోలీసు వ్యవస్థ సమాజంలో 24 గంటలు పనిచేస్తుందని అన్నారు. ఏ సమయంలోనైనా పోలీస్ సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు. పోలీసు అమరుల త్యాగాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు ప్రిన్సిపాల్ లింగారావు, ఉపాధ్యాయులు ఎండి లతీఫ్, పలువురు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో క్రీడరంగాల్లో రాణించాలి

## కలెక్టర్ పమేల సత్పతి

*కరీంనగర్ ప్రభాతవార్త :*

విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో క్రీడ రంగంలో రాణించాలని కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. బుధవారం కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ గ్రంథాలయంలో కలెక్టర్ పమేల సత్పతి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్రీడాకారుల కొరత ఉందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలో రాణించాలని అన్నారు.ఉన్నత స్పోర్ట్స్ కోటలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. కష్టాన్ని నమ్ముకుని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. క్రీడ పాఠశాల విద్యార్థులకు ప్రతి వారం తప్పనిసరిగా ఒక సందేశంత్మక సినిమా చూపించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు బూట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.త్వరలో క్రీడా పరికరాలు దుస్తులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్,డివైఎస్ఓ శ్రీనివాస్,నేహ్రు యువ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, లీలా, పాల్గొన్నారు.



# పెండింగ్ డిఎల విడుదల సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:*

పెండింగ్ డిఎల విడుదల,సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సంస్థలలో చాలా మంది నిరుపెద విద్యార్థులకు పీజులో రాయితీ కల్పించడం జరిగిందని తెలిపారు.ఉద్యోగులకు నగదు రహిత హెల్త్ స్కీం అమలుకు కృషి చేస్తానని అన్నారు.ఉద్యోగ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. 317 జీవో తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్ కో డిపార్ట్మెంట్లో ఏఈల కొరత తీవ్రంగా ఉందని అన్నారు.ఖాళీల పోస్టులకు భర్తీ కృషి చేస్తానన్ని అన్నారు.నిరుద్యోగ,ఉద్యోగ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఓటరుగా నవంబర్ 6వరకు నమోదు చేసుకోవాలని అన్నారు.



# మాజి మంత్రి గంగులకు మాతృవియోగం

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త :*

కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ తల్లి నర్సమ్మ(85) అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం గంగుల నర్సమ్మ అంత్య క్రియలలో పలువురు రాజకీయ నాయకులు హాజరయ్యారు.మాజి మంత్రి హరీష్ రావు, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ,ఎంపి వద్దిరాజు,రవిచంద్ర, మాజి ఎంపి వినోద్ కుమార్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,మేడిపల్లి సత్యం, నారదాసు లక్ష్మన్, రవిశంకర్, ప్రకాష్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, మేయర్ సునీల్ రావు, రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ,అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఆర్‌డిఓ ఉమామహేశ్వర్,అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, తదితరలు లక్ష్మి నర్సమ్మ భౌతికదేహన్ని సందర్శించారు. గంగుల స్వగృహం నుండి సప్తగిరి కాలని స్వర్గధామం వరకు అంత్యక్రియాల్లో వివిధ పార్టీ రాజకీయనాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త*

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరం కమిషనర్ అభిషేక్ మహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల అమరవీరులను స్మరిస్తు ప్రజలకు ఉపయోగపడే విధంగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని విభాగాలకు చెందిన అధికారులు 200 మంది రక్తదారం చేయడం జరిగిందని అన్నారు. పోలీసులో ప్రజలు వచ్చి స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గోనడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లక్ష్మినారాయణ, అడిషనల్ డిసిపి అనోక్ జయ్‌కుమార్, ఏసిపిలు విజయ్‌కుమార్, మాధవి,నరేందర్, వెంకటరమణ, సిఐలు కోటేశ్వర్,విజయ్‌కుమార్, జాన్‌రెడ్డి, స్వామి, ప్రకాష్‌గౌడ్, రజినీకాంత్, కుమారస్వామి, జానీమియా, శ్రీదర్‌రెడ్డి, అదికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ తరగతులు

## -ఎడ్ మరియు టెడ్ టాక్ కు పారమిత ఎడ్ మరియు టెడ్ క్లబ్ ప్రత్యేక శిక్షణ

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త*

అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ తరగతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బృహత్కరమైన ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ పమేల సత్పతి అన్నారు.బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పారమిత చైర్మన్ ప్రసాదరావుతో ఒప్పంద ప్రతం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల మరియు జిల్లా స్థాయిలో ప్రసంగాలలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు ప్రపంచ స్థాయి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రాజెక్టును విజయవంతం చేయడానికి పట్టణంలోని పారమిత సంస్థలచే అత్యంత ప్రతిష్టత్మకంగా నిర్వహించబడుతున్న ఎడ్ మరియు టెడ్ టాక్స్ నిపుణులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో 20 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక చేసి వారికి శిక్షణ తరగతులు అందించడం జరుగుతందని అన్నారు. సమగ్ర అధ్యయనం చేయడం పుస్తక పఠనం, పరిశోధనలు చేయడం బహుకరణలో మెళకువలు నేర్చుకోవాడానికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత టెడ్ క్యురేటర్ కె హన్మంతరావు, డైరెక్టర్లు ప్రిన్సిపల్ వివిద పాఠశాలల కరస్పాండెంట్ ప్రభుత్వ భాషోపాధ్యాయిలు తదితరులు పాల్గొన్నారు.



# వార్త కథనాలకు స్పందించిన అధికారులు

## హర్షం వ్యక్తం చేస్తున్న నవాబుపేట గ్రామస్థులు

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామంలో పేరుకు పోయిన ప్రజాసమస్యలపై గత పది రోజుల కిందట వార్త దినపత్రికలో ప్రచురితమైన నిర్లక్ష్యం ఎవరిది ?, ప్రాణాలకు రక్షణ ఎవరు ?, ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా...?, ఇది కాదా ట్రాన్స్‌కో సిబ్బంది నిర్లక్ష్యం అంటూ వచ్చిన మూడు వేర్వరు కథనాలకు స్పందించిన సంబంధిత అధికారులు, సిబ్బంది ఎట్టకేలకు సమస్యలను పరిష్కరించిన వైనంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉన్నదని, మోడల్ స్కూల్‌కు ఆర్‌టీసీ బస్‌లో విద్యార్థులను తరలించే క్రమంలో రోడ్డు పై నుండి తీగలు కిందకు బస్సుకు తగిలే విధంగా



ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్థుల ఆవేదన మేరకు వచ్చిన వార్త కథనానికి స్పందించిన అధికారులు విద్యుత్ స్థంబాలు కొత్తవి ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. ఇక ముల్ల పొదల్లో చిక్కుకు పోయిన ట్రాన్స్‌ఫార్మర్ వలన తరుచు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, చిన్న చిన్న గాలి దుమారాలకే ఫ్యూజ్ వైర్ పోతుందని సమస్యను గుర్తించిన







అధికారులు పరిష్కరించారు. అదే విధంగా గ్రామంలోని ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ గేట్ వాల్ ఎత్తులో ఉండటం వలన రాత్రి సమయాల్లో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయనే గ్రామస్థుల కథనం మేరకు ప్రచురించిన వార్త కథనానికి స్పందించి గేట్‌వాల్‌ను సరిచేశారు. గ్రామాల్లో కనిపించే సమస్యలను సకాలంలో స్థానిక అధికారులు, సిబ్బంది గుర్తించి పరిష్కరిస్తే ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి తప్పుతుందని అంటున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉత్పన్నం అవుతున్నాయని, పరిష్కారాల్లో మాత్రం సిబ్బంది నిర్లక్ష్యంతో జాప్యం జరుగుతుందని గ్రామస్థులు అంటున్నారు. నవాబుపేట గ్రామంలోని పై మూడు సమస్యలపట్ల సకాలంలో స్పందించి



పరిష్కరించిన అధికారులను, సిబ్బందిని గ్రామస్థులు అభినందించి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పత్తి నాణ్యత ఉంటే ఎంఎస్‌పి ధర చెల్లిస్తాం

## దళారులను నమ్మి మోసపోవద్దు.. మార్కెటింగ్ సంయుక్త సంచాలకులు వి శ్రీనివాస్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





రైతులు ఆరుగాలం కష్టించి, పండించే వ్యవసాయ ఉత్పత్తులకు భారత ప్రభుత్వం కనీస మద్దతు ధరలు చెల్లించి, ఆర్థికంగా రైతులను నిలదొక్కుకునేలా వారి ఎదుగుదలకు తోడ్పడాలన్న సంకల్పంతో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నేరుగా రైతుల నుండి పత్తి కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని, నాణ్యతగల పత్తి రైతులు తీసుకువస్తే, కనీస మద్దతు ధర 7521 రూపాయలు, బిగ్రేడ్ రకానికి 7121 రూపాయలు చెల్లిస్తామని వరంగల్ మార్కెటింగ్ ప్రాంతీయ సంయక్త సంచాలకులు వి శ్రీనివాస్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ కాటన్ మార్కెట్‌లో ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస్, డిడిఎం బి పద్మావతి, మార్కెటింగ్ జిల్లా అధికారి ప్రకాష్, హుజురాబాద్ ఆర్డివో రమేష్‌బాబు, మార్కెట్ కార్యదర్శి మల్లేషంల చేతుల మీదుగా సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు మార్కెటింగ్ శాఖ నిబంధనలకు లోబడి ఇంటి నుండి ఎలాంటి తేమ లేకుండా, 8-12 శాతం లోపు ఉన్న పత్తిని సిసిఐ అధికారులు నేరుగా ప్రభుత్వ మద్దతు ధరలు చెల్లించి కొనుగోళ్లు చేస్తామన్నారు. రైతులు పడ్డ శ్రమకు నేరుగా మార్కెట్ యార్డులో అమ్ముకుని, లాభాలు పొందాలని, అటు గ్రామాలలో, ఇటు జిన్నింగ్ మిల్లులలో దళారులకు అమ్మి, మోసపోవద్దని ప్రాంతీయ సంచాలకులు వి శ్రీనివాస్ రైతులకు విజ్ఞప్తి చేసారు. జమ్మికుంట ప్రాంతంలో క్యాన్వాసింగ్ ఏజెన్సీల ద్వారా బ్రోకర్లు రైతులను మభ్యపెట్టి మధ్యవర్తులతో సంప్రదింపులు జరిపి, మీరు కష్టపడి సంపాదించిన సొమ్మును దళారులు క్యాచ్ చేసుకునే అవకాశం ఇవ్వరాదని శ్రీనివాస్ రైతులకు పదే పదే విజ్ఞప్తి చేసారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు 70 సంవత్సరాల ఘన చరిత్ర ఉందని, దక్షిణ భారతదేశంలోనే రెండోవ అతిపెద్ద కాటన్ మోడల్ మార్కెట్ అని శ్రీనివాస్ వెల్లడించారు. జమ్మికుంట మార్కెట్‌కు చుట్టు పక్కల ప్రాంతాల నుండి నిత్యం వందలాది మంది రైతులు పత్తిని విక్రయించడానికి వస్తు ఉంటారని, రైతులు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా సిసిఐ పత్తి కొనుగోలు కేం ద్రాన్ని సకాలంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదవకాశాన్ని అన్ని వర్గాల రైతులు సద్వినియోగం చేసుకుని, శ్రమ తగ్గ ఫలితాన్ని పొందాలని సంచాలకులు శ్రీనివాస్ పేర్కొన్నారు. వరంగల్ రీజియన్‌లోని అనేక ప్రాంత ాలలో అకాలవర్షావ వల్ల కొంత మేరకు పత్తి పంటలు నష్టపోయాయని అన్నారు. ఈ శీతాకాలంలో వచ్చే మంచు ద్వారా పత్తిలో తేమ శాతం అధికంగా ఉంటుంది. ఈ విషయాన్ని గమనించి, రైతులు మార్కెట్ యార్డుకు పత్తిని తీసుకువచ్చే ముందు అన్ని విధాలు జాగ్రత్తలు పాటించి, పత్తిని ఆరబెట్టి, పత్తిలో తేమ శాతం తక్కువగా ఉండే విధంగా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సంచాకలులు రైతులను కోరారు. ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్న రైతులకు సిసిఐ పత్తి కొనుగోళ్లు ఒక వరం అన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో రైతుల నుండి కొనుగోలు చేసిన పత్తిని జిన్నింగ్ చేసి, బేళ్లను ఇక్కడి నుండి పంపడానికి, పట్టణంలోని వైభవ్ కార్పోరేషన్, వజ్రకల్ప కాటన్, సీతరామ కాటన్, సరిత కాటన్, లక్ష్మి కాటన్, రాజశ్రీ కాటన్, నర్సింహా కాటన్ మిల్లులను సిసిఐ లీజుకు తీసుకున్నట్లు ప్రాంతీయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మార్కెట్‌లో సిసిఐ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రైతులు ఎట్టిపరిస్థితుల్లోను నీళ్లు చల్లిన, రంగు మారిన, గుడ్డి పత్తిని, నాసిరకం పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఇబ్బందులు పడవద్దని ఆయన విజ్ఞప్తి చేసారు. సిసిఐ సెంటర్‌కు పత్తి అమ్ముకోవడానికి వచ్చేపత్తి రైతులు వారి వెంట రైతు గుర్తింపు కోసం అధార్‌కార్డు జిరాక్స్ కాపీ, పట్టదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ, బ్యాంకు ఖాతా పాస్‌పుస్తకం వెంట తీసుకురావాలని సిసిఐ అధికారి రైతులకు విజ్ఞప్తి చేసారు. పత్తి అమ్ముకునే సమయంలో అధార్ కార్డు ప్రమాణికం చేయవల్సి ఉంటుందని, బయోమెట్రిక్ వేలిముద్ర, ఫోటో తీసుకువల్సి ఉంటుందని, రైతు తప్పనిసరిగా కొనుగోలు కేం ద్రానికి రావల్సి ఉంటుందని సిసిఐ అధికారి శ్రీనివాస్ తెలిపారు. అధార్ అనుబంధనం చేయబడిన బ్యాంకు ఖాతాకు మాత్రమే సిసిఐ డబ్బులు జమ చేస్తుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఆడ్తిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, సిసిఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్ రాజ, మార్కెట్ సిబ్బంది, ఖరీదుదారులు, అడ్తిదారులు, హామాలీలు, దాడ్వాయిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పత్తి సాగు విధానంపై రైతులకు అవగాహన సదస్సు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో జమ్మికుంట కృషి విజ్ఞాన ఆధ్వర్యంలో జాతీయ పత్తి పరిశోధన సంస్థ సహకారంతో రైతులకు బుధవారం అధిక సాంద్రత, మధ్యస్త పత్తి సాగు పద్ధతి విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన సేద్యపు విభాగ శాస్త్రవేత్త విజయ్ మాట్లాడుతూ... అధిక సాంద్రత పద్ధతిలో మొక్కలకు మధ్య దూరం 15 సె.మి వరుసల మధ్య దూరం 90 సె.మి ఉండాలని, ఎకరాకు 5 నుండి 6 విత్తన ప్యాకెట్లు ఉపయోగించాలని అన్నారు. అదే విధంగా మధ్యస్థ సాగు పద్ధతిలో మొక్కల మధ్య దూరం ఫీట్ వరుసల మధ్య దూరం 3 ఫీట్లు ఉండే విధంగా ఎకరాకు 4 విత్తన ప్యాకెట్లను ఉపయోగించుకునే విధంగా విత్తుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా విత్తనాలు మొలకెత్తిన తర్వాత 45, 60, 90 రోజుల వ్యవధిలో 3సార్లు పెరుగుదలకు నియంత్రణకారిని ఎకరాకు 250 మి.లీ చొప్పున పిచికారి చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్, యంగ్ ప్రొఫెషనల్స్, బిసిఐ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.



# చేప పిల్లల్ని గూడురు చెరువులో వదిలిన ముదిరాజ్ కులస్థులు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను గ్రామ చెరువులో, కుంటలలో వదిలారు. స్థిరమైన చేపల పెంపకాన్ని ప్రోత్సహించడం, స్థానిక మత్స్యకారులకు మద్ధతు ఇవ్వడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించాలనే లక్ష్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లల్ని కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో చెరువులో, కుంటలలో గూడూరు గ్రామ ముదిరాజ్ కుల ప్రెసిడెంట్ సమ్మయ్య, ఉపాధ్యక్షులు రవి, కార్యదర్శి శరత్ కుమార్, కుల పెద్ద ఐలయ్య, గ్రామపంచాయతీ కారోబార్ బాబు, కుల సభ్యుల ఆధ్వర్యంలో చేప పిల్లల్ని చెరువులో వదిలారు.




# రోడ్లపై అక్రమంగా బోర్లు వేస్తే ఉపేక్షించేది లేదు

## జమ్మికుంట మున్సిపల్ అధికారులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బోర్లను బుధవారం మున్సిపల్ అధికారులు తొలగించి సీల్ వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ టిపివో శ్రీధర్, ఏఈ నరేష్ లు మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధీలో అక్రమ నిర్మాణాలు, బోర్లను ఎవరు ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకున్న తొలగిస్తామని వారు హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధీలోని పద్మశాలివాడలో అక్రమంగా బోర్ ను ఏర్పాటు చేసినట్లు సమాచారం మేరకు వాటిని తొలగించి సీజ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ ప్రదీప్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా సజావుగా నిర్వహించాలి

## హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

కమలాపూర్, ప్రభాత వార్త:



కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా సజావుగా నిర్వహించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులు ఆరబెట్టిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. ఐకెపి కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోళ్ళు సజావుగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల వద్ద సకల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వాతావరణం మార్పు దృష్ట్యా కేంద్రాల్లో వర్షాలకు ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వం అందించే రూ. 500 ప్రోత్సాహం అర్హులందరికి అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాబు, మండల తహశీల్ధార్ సురేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, జన్ను యాకయ్య, ఐకెపి నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల ఉసురు కాంగ్రెస్ సర్కారుకు తగులుద్ది

- రైతుకు పంట పెట్టుబడి రూ.15వేలు ఎప్పుడిస్తారు
- ఆర్డీఓకు మెమోరండం సమర్పించిన బిజెపి నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రైతులకు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతుల ప్రాణాలు తీస్తోందని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు పంట పెట్టుబడి సహాయం రూ.15వేలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కౌలు రైతులకు చేయూతనిస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న ఆ ప్రస్తావన తీసుకు రాకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కౌలు రైతులను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ సర్కారుకు వారి ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. పంద్రాగస్టులోపు రైతులు రుణ మాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మరిచారని దుయ్యబట్టారు. రూ.2లక్షలకు పైగా రుణాలు తీసుకున్న రైతుల మాటేమిటని ప్రశ్నించారు. దీపావళి పండుగలోగా రైతులకు రైతు భరోసా ఇచ్చి, సంపూర్ణ రుణ మాఫీ చేయాలని, కౌలు రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులకు మద్ధతుగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, కౌన్సెలర్ రాజమహంత కృష్ణ, శ్రీదర్, గుడ్ల సతీష్, కుక్క వంశీ, బొడ్డుపల్లి కుమార్, గాండ్ల రాజేశం, కరుణాకర్, చంద్రమౌళి, మల్లేష్ తదితరులున్నారు.

# గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్
- గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన గౌడ సంఘం రాష్ట్ర కమిటీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని నూతనంగా నియామకమైన పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. బుధవారం సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశురాములు గౌడ్ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు అన్నయ్య గౌడ్‌ను తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షులు పరశురాములు గౌడ్, వ్యవస్థాపక సభ్యులు సారయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పడాల కొమురయ్య, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకరయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి కష్టపడి ఎదిగిన గౌడ సామాజిక వర్గానికి చెందిన అంతటి అన్నయ్య గౌడ్‌కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇవ్వటం పట్ల సిఎం రేవంత్ రెడ్డికి మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర, జిల్లా గౌడ సంఘం నాయకులు, కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల గీత కార్మికుల అధ్యక్షులు పెద్ద ఎత్తున అన్నయ్య గౌడ్‌ను కలిసి గీత కార్మికుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు.



# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తున్నట్లు మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ అన్నారు. మండలంలోని వెన్నం పల్లి గ్రామ రెండు వలసల రహదారి రోడ్డుకు ఎమ్మెల్యే విజయరమణారావు ఏడు కోట్లు మంజూరు చేసినందుకు గోపగోని సారయ్యగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం స్వీట్ల పంపిణీ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు వరసల రహదారికి ఏడు కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి శ్రీధర్‌బాబుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు గ్రామస్థులు, నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేస్తున్నారన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, బిటి రోడ్లు, రెండు వరుసల రహదారులు మంజూరు చేసి వాటి నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో వెన్నంపల్లి గ్రామస్థులు రెండు వరుసుల రింగ్ రోడ్డు కావాలని ఎమ్మెల్యే విజయరమణారావు కోరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి గ్రామానికి రింగ్ రోడ్డును ఏడు కోట్ల నిధులతో మంజూరు చేశారన్నారు. వెన్నంపల్లి దగ్గర్లో ఉన్న పాండవులంక జలపాతానికి త్వరలోనే ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో రహదారి నిర్మించుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అడగగానే గ్రామానికి రింగ్ రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనమైన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, నాయకులు కలవైన రమేష్, పనాస మల్లయ్య, వెల్తూరి రమేష్, కారుకూరి శంకరయ్య, బిసగోని తిరుపతి, ఉప్పుల శ్రావణ్ కుమార్, ఎండి మునీర్, మదాసి సతీష్, శివరామకృష్ణ, రాజయ్య, రాజు, తమ్మిరెడ్డి, బీసగోని రమేష్, గ్రామస్థులు, నాయకులు, తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ ప్రదర్శన

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



పోలీస్ అమరవీరుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా చట్టాలు, ఆయుధాల మీద అవగాహన కోసం కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ వెంకటేష్ ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పోలీసులు వాడే ఆయుధాలతో పాటు అనేక పరికరాలు ఎలా ఉంటాయి..? అవి ఎలా పనిచేస్తాయనేది విద్యార్థులకు అవగాహన కల్పించారు..! శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు వాడే ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరికరాలను ప్రదర్శించి వాటి గురించి వివరించారు. ఆయుధాలతో పాటు వాటి విడి భాగాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్‌వర్క్ సిస్టమ్, పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్‌లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ, పోలీస్ సిబ్బంది విధులు గురించి, రికార్డుల గురించి, నేరం జరిగిన సమయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు, దర్యాప్తు, విచారణ నిందితులను పట్టుకోవడం వారిని కోర్టు ముందు హాజరు పరచడం, వారికి శిక్షల గురించి వివరించారు. పోలీస్‌శాఖ ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి డైల్ 100, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విధులు, షీ టీమ్స్ పనితీరు, మహిళా రక్షణ కోసం ఉన్న సాంకేతిక యాప్‌ల గురించి, సైబర్ నేరాలపై డైల్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్‌పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు ఘన సన్మానం


పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్‌ను సర్వాయి పాపన్న గీత కార్మిక గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరశు రాములు గౌడ్, నాయకులు సింగం సత్తయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పడాల కొమురయ్య గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు బాలసాని వెంకటేశం గౌడ్, కోల లక్ష్మణ్ గౌడ్, పాలకుర్తి మాజీ ఎంపిపి గంగాధర్ రమేష్ గౌడ్, పొన్నం సత్తయ్య గౌడ్, పడాల వెంకటేశం గౌడ్, సుద్దాల సతీష్ గౌడ్, ఎరుకొండ చంద్రయ్య గౌడ్, కిరణ్ గౌడ్, బాలసాని అంజయ్య గౌడ్, సింగం కిరణ్ గౌడ్, గౌడ సంఘం నాయకులున్నారు.

# స్పందన మోడల్ స్కూల్‌లో ఓపెన్ హౌస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




పోలీసు అమరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన మోడల్ స్కూల్‌లో గోదావరిఖని టూటూన్ సిఐ ప్రసాద రావు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో వినియోగించే ఆయుధాల గురించి, పోలీస్ స్టేషన్‌కు సంబంధించి ఏఏ రకాల డ్యూటీలు ఉంటాయి, పోలీసు విధుల గురించి తెలిపారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ వినియోగించే 9ఎంఎం పిస్టల్ గురించి విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల భారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ ఎస్ఐలు వెంకట కృష్ణ, సోనియా, హెడ్ కానిస్టేబుల్ కృష్ణా రెడ్డి, కానిస్టేబుల్ భార్గవ్, కనకయ్య, రాజయ్యలు, పాఠశాల కరస్పాండెంట్ ఓదెలు, ప్రిన్సిపాల్ రవీందర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ టీ షర్ట్‌ల పంపిణీ

జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల ఏ.సురేష్ పిడి, వారి మిత్రులు ఏ.శ్రీనివాస్, ఏ.లక్ష్మణ్, శేఖర్, జి.కుమార్, జే.చందులు కలిసి 100 మందికి స్పోర్ట్స్ టి షర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి, జూలపల్లి మండల విద్యాధికారి సరస్వతి, పాఠశాల హెచ్ఎం ఎస్.లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు. స్పోర్ట్స్ టి షర్ట్స్ ఇచ్చిన దాతలను డీఈవో, ఎంఈవో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి





**కళాశాలలో మౌలిక వసతులకు కృషి**
**విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి**
**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 5 కోట్లతో అదనపు తరగతి గదుల భవన నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని గత 30 సంవత్సరాలుగా నాకు కళాశాలతో అనుబంధం ఉందని అన్నారు. కళాశాలలో 1 కోటి 8 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు,3 కోట్ల 92 లక్షలతో రెండస్తులలో అదనపు తరగతి గదులు,ఆధునిక టాయిలెట్ల ఇతర మౌలిక సదుపాయల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.జగిత్యాలలో ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది.అధికారుల నిర్లక్ష్యం వల్ల కళాశాల 240 సీట్లు రద్దు కావడం జరిగిందని,మళ్లీ జగిత్యాలలో ఎస్సీ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని అన్నారు.బీర్పూర్ మండలంలో కస్తూర్బాగాంధీ కళాశాల మంజూరు అయిందని,పేద మధ్య తరగతి విద్యార్థు లకు ఉపయోగంగా ఉంటుంది.దీపావళి తర్వాత ప్రారంభం అవుతుందని అన్నారు. అందరూ మూస పద్ధతిలో ఒకే కోర్సులు చదవడం వల్ల ఉద్యోగాల సాధనలో వెనకబడతారు.పోటీ పరీక్షల నిరుద్యోగులకు ఎస్సీ రెసిడెన్షియల్ స్టడీ సెంటర్ కూడా అందుబాటులో ఉందని కళాశాల అభివృద్ధి, విద్య విషయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి,ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎస్‌కెఎన్‌ఆర్ ప్రిన్సిపల్ అశోక్,ఈఈ ఎడ్యుకేషన్ అనితసింగ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్,సిపిడిసి సభ్యులు డా.శ్రీలత ఖాన్‌జియా, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా గ్యార్మీ పండుగ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో గ్యార్మీ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెడ్ క్వార్టర్స్‌లో గ్యార్మీ పండుగ వేడుకలు కోలాహలంగా జరిగాయి. గ్యార్మీ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులతో కలిసి పోలీస్ కమిషనర్, పోలీసు అధికారులు ప్రత్యేక ప్రార్థనలునిర్వహించారు. ప్రతి ఏటా గ్యార్మీ పండుగను ముస్లిం సోదరులు ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, ప్రతీ ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని అన్నారు. అనంతరం గోదావరిఖని 5వ ఇంక్లయిన్‌లోని మదర్సాలో ఉండే పిల్లలకు సిపి బట్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, రామగుండం ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ఎసిపి ఎఆర్ సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, సంపత్, సిఐలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ వింగ్స్‌లలో ఎస్ఐలు సిబ్బంది, ఎఆర్ సిబ్బంది, స్పెసిఅపాల్ పార్థ, హోంగార్డ్స్,ముస్లిం పెద్దలున్నారు.

# విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

**శుభ్రమైన ఆహారం అందజేయాలి**
**నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు**
**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు వసతులతో పాటు శుభ్రమైన ఆహారాన్ని అంద జేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జగిత్యాల జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆర్‌సివో అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.బుధవారం రోజున కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోషల్ వెల్ఫేర్ స్కూల్స్, కాలేజీలు, మహాత్మాగాంధీ జ్యోతిపూలే, కెజిబివి, మోడల్ స్కూల్,రెసిడెన్షియల్,ప్రభుత్వ హాస్టల్లో ఉన్న మౌలిక వసతులపై ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులైన వచ్చే సీజన్‌లో విద్యార్థులకు,వేడినీరు,అందించడానికి గ్రీజర్స్ లేదా ఎక్కువ మంది ఉన్న విద్యార్థులకు సోలార్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి కావాల్సిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్ టిఎస్‌డబ్ల్యూఐడిసిలు అధికారులకు ఆదేశించార్చారు.ప్రభుత్వ పాఠశాలలో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్న పాఠశాలలకు మౌలిక వసతులైన మూత్రశాలను సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈవో జగన్‌మోహన్‌రెడ్డి,ఇంజనీరింగ్ పంచాయతీరాజ్, బిసి,ఎస్సీ వెల్ఫేర్ సాయి బాబా,రాజుకుమార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా అమరవీరుల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశభద్రత,సమగ్రత,సమైక్యత కోసం అసువులు బాసిన పోలీస్ సిబ్బందికి దేశం తరపున అంకిత భావంతో ఘన నివాళులర్పిస్తున్నామని అన్నారు.పోలీస్ స్మారకంపై అమరుల పేర్లు 130 కోట్ల దేశవాసుల మనోభావాలకు ప్రతీకలు పోలీస్ అమరవీరులు ప్రతి రక్తపు బిందువు దేశ ప్రగతికి బాటలు వేసింది.అమరవీరుల త్యాగాల ఫలితంగా మనమంతా ప్రశాంతంగా నిద్రపోతున్నాం పండుగల్లో కూడా పోలీసులు నిర్విరామంగా పనిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,పుప్పాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల పోచమల్లు,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, నారేందుల శ్రీనివాస్, వెంకటరెడ్డి,అంజన్న,వేముల దేవరాజం, సిరిపురం గంగారాం,కట్ట విజయ్,పొలాస సత్తి,కొత్తకొండ బాలన్న,పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన పటిష్టంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**– 17 గ్రామ పంచాయతీల పాలనపై రివ్యూ**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** జిల్లాలోని గ్రామాలలో పరిపాలన పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రామగుండం, మంథని అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో 3వేల పైబిలుకు జనాభా గల 17 గ్రామ పంచాయతీల పాలనపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న నిధుల నుంచి పెండింగ్ బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించాలని, బకాయిల చెల్లింపు, తరువాత ఉన్న నిధులు వినియోగిస్తూ గ్రామాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గుర్తించి ప్రత్యేక అధికారుల ద్వారా మంజూరు చేయాలని ఆదేశించారు. గ్రామాలల్లో అనుమతి లేని నిర్మాణాలు జరగకుండా చూడాలని, బసంతనగర్ గ్రామంలో కేశోరాం, పన్నూరు గ్రామంలో సింగరేణి ద్వారా వీధి దీపాల ఏర్పాటు చేపట్టాలని అన్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి 80శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, డిఎల్‌పిఓలు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులున్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన నూతన నియామకులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ ఎడిఈగా సింధూర్ శర్మ ఎడిఈ టెక్నికల్‌గా నూతనంగా నియామకం అయిన హరీష్ ఏఈ టౌన్ వన్ సతీష్ ఎఈ రాయికల్ నవీన్ నూతనంగా నియామకం కాగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# మార్కెట్ ఛైర్మన్ పదవి కోసం ఆశావాహుల ప్రయత్నాలు

పాలకుర్తి, ప్రభాత వార్త:
రామగుండం మార్కెట్ కమిటి ప్రాదేశిక ప్రాంతం పుట్నూర్ చైర్మన్ పదవి కోసం పలువురు ఆశావాహులు తమ ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈసారి చైర్మన్ పదవి ఎస్సి కేటగిరి కి కేటాయించడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన ఉమ్మడి రామగుండం మండలానికి చెందిన పలువురు ఆశావాహులు ఆశలు పెంచుకున్నారు. జిల్లాలో పలుచోట్ల మార్కెట్ కమిటి చైర్మన్ ల నియామకం జరుగుతున్న నేపథ్యంలో పుట్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎంపికకు అవకాశాలు పోటీ పడుతున్నారు. అధికారులు చైర్మన్ ఎంపిక అధికారికంగా నిర్వహించేందుకు తమ స్థాయిలో కసరత్తు జరుగుతుండగా రాజకీయంగా ఆశావాహులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. చైర్మన్ ఎంపిక విషయంలో ఎమ్మెల్యే మాటనే తుది నిర్ణయం అయినప్పటికి నాయకులు ఆయన నోటి నుండి తమ పేరు వచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. పుట్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేసులో పలువురి పేర్లు వినబడుతున్నాయి. ఇందులో హైదరాబాద్ లో ఉంటున్న ఓ నాయకుని పేరు కూడా వినబడుతుంది. ఆయన గత కొన్ని సంవత్సరాల నుండి మక్కాన్ సింగ్ అనుచరునిగా బసంత్ నగర్, పాలకుర్తి, ఈసాలతక్కలపల్లి గ్రామాలలో అందరికి సుపరిచితుడు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కూడా ఆయన అభ్యర్థిత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి ప్రజాస్వామ్యం ఎక్కువ ఉండే కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తుది ప్రకటన వచ్చే వరకు వేచి చూడాలి.

# బ్రిడ్జి నిర్మాణంతో ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది

**- ఎమ్మెల్యే విజయ రమణ రావు**
**- మానేరు పై బ్రిడ్జి మంజూరుతో ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు**

ఓదెల, ప్రభాత వార్త:



ప్రజల చిరకాల వాంఛ మానేరు నదిపై హై లెవల్ వంతెన నిర్మాణంతో నెరవేరుతుందని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేయలేని వంతెనను ఇప్పుడు చేస్తున్నందుకు ప్రజల కలల సాకారం అవుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. మానేరు బ్రిడ్జి నిర్మాణానికి 80 కోట్ల రూపాయల నిధులు విడుదలైన సందర్భంగా బుధవారం మండలంలోని రూపు నారాయణ పేట నుండి విలాసాగర్ మీదుగా జమ్మికుంట కు వెళ్లడానికి మానేరు పై బ్రిడ్జి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలతో పాటు అర్ అండ్ బి అధికారులతో కలిసి స్థలాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మండలంలోని మారుమూల గ్రామంగా ఉన్న రూపు నారాయణ పేట ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా మరింత అభివృద్ధి చెందుతుందని, అలాగే ఈ బ్రిడ్జి ద్వారా ప్రయాణం 10 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని రాబోయే రోజుల్లో మండలం అభివృద్ధితో స్వరూపాన్ని మార్చేస్తుందని అన్నారు. మానేరు నది దాటి జమ్మికుంట కు పోవడానికి రైతులకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని, ప్రజల కోరిక మేరకు మానేరు పై వంతెనకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, అదనంగా 20 నుండి 30 కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, జీవో నెంబర్ 801 ప్రభుత్వం నాన్ ప్లాన్ లో 80 కోట్ల రూపాయలతో మంజూరు చేయడం జరిగిందని, ఈ బ్రిడ్జి కోసం సహకరించిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు, అర్ అండ్ బి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి ఓదెల మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు గుంపుల - తనుగుల క్రాస్ రోడ్డు వరకు గుంతల మయమైన అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అర్ అండ్ బి అధికారులు ఇంచార్జ్ ఈఈ బావు సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, చీకట్ల మొండయ్య, చింతిరెడ్డి విజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపిలు అంబాల కొమురయ్య, పిట్టల రవి కుమార్, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకరయ్య, నీర్ల శ్రీనివాస్, తిప్పారపు శారద సంపత్, సొప్పరి రాజయ్య, రాగిడి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు అంకం రమేష్, పడాల రాజు, పుప్పాల శంకర్, నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్లు బొంగోని శ్రీనివాస్ గౌడ్, రెడ్డి రజినీకాంత్, కంకణాల భాస్కర్ రెడ్డి, కొత్తరెడ్డి తిరుపతి రెడ్డి అధికారులతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వార్త కథనానికి స్పందన

## రహదారి మరమ్మత్తులకు చర్యలు చేపడుతాం

**- జిల్లా రోడ్లు, భవనాల శాఖ అధికారి సాంబశివ రావు**

చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో బావుసాయిపేట గ్రామానికి వెళ్లే రహదారి కల్వర్టు వద్ద నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రహదారి కొట్టుకుపోగా, 'ప్రమాదకరంగా రహదారి... పట్టించుకోని అధికారులు' అనే వార్త కథనం వార్త దినపత్రికలో ఈ నెల 23వ తేదీన కరీంనగర్ ఎడిషన్‌లో వార్త ప్రచురణ కాగా, జిల్లా ఆర్అండ్‌బి శాఖ అధికారులు స్పందించారు. వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టుటకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని జిల్లా రోడ్లు, భవనాల శాఖ అధికారి సాంబ శివ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు గ్రామానికి వెళ్లి రోడ్డును పరిశీలించారు.

## హోరాహోరీగా కబడ్డీ, బాల్ బ్యాట్మింటన్ పోటీలు

**- బాల్ బ్యాట్మింటన్‌లో బెల్లంపల్లి జట్టు విజయం**

గోదావరిఖని, ప్రభాతవార్త.
వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాట్మింటన్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. 2024-25 వార్షిక క్రీడా పోటీలు స్థానిక జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై క్రీడలలో గెలుపొందిన బాల్ బ్యాట్మింటన్‌లో బెల్లంపల్లి టీమ్‌కు ప్రథమ, శ్రీరాంపూర్ టీమ్‌కు ద్వితీయ బహుమతులు అందజేశారు. కబడ్డీ పోటీలలో రామగుండం 1, 2 ఏరియాలు, బెల్లంపల్లి, మందమర్రి జట్టుగా టీములు తలపడ్డాయి. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రీడలు జీవితంల ఎదుగుదలకు, ఆత్మస్థైర్యానికి దోహద పడుతాయని, ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పొందాలని, ఓడిన వారు గెలిచిన వారిని స్పూర్తిగా తీసుకొని, లోటు పాట్లను సవరించుకొని ముందుకు సాగాలని అన్నారు.

## నూతన భవన నిర్మాణం కోసం పర్యవేక్షించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన భవన నిర్మాణం కోసం స్థానిక కళాశాల ప్రిన్సిపల్, కాంట్రాక్టర్లు, ఎఈ, ఈఈలతో కలిసి కళాశాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల కళాశాలకు సంబంధించి గదులు లేవని, గత 6 సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతున్నారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రిన్సిపాల్స్ ఆహ్వానం మేరకు వచ్చానని, గతంలోనే ప్రిన్సిపల్‌తో మాట్లాడటం, ఎస్‌డిఎఫ్ 2 కోట్ల నిధులతో బాలికల జూనియర్ కళాశాల రూంలకు కేటాయించడం జరిగిందని, సంబంధిత ఎఇ, ఇఇలతో పర్యవేక్షించడం జరిగిందని, పాత బిల్డింగ్స్ తొలగించిన తరువాత ఒక పది రోజుల్లో అందరి ఆలోచన మేరకు ముందుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, మస్రత్, బొంకూరి అవినాష్ తదితరులున్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో చేరిన నూతన ప్రథమ సంవత్సర విద్యార్థిని, విద్యార్థులు కళాశాలలో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. వేడుకలలో షీ టీం బృందం పాల్గొని విద్యార్థులకు షీ టీం విధి విధానాలపై వివరించారు. ఫ్రెషర్స్ డే వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు చేసిన పలు నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, షీ టీం ఎఎస్సై ప్రమీల, ఎన్ఎస్ఎస్ పీఒ ధర్మపురి, అధ్యాపకులు అంజనేయులు, శ్రావణ్‌కుమార్, వాణి, ఆదివిష్ణు, బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్, కృష్ణప్రసాద్, మహేష్, శైలజ, దీపిక, భార్గవి, రాములు, నజుముద్దీన్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## నిత్యాన్నదాన సత్రంకు విరాళం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిత్యాన్నదాన సత్ర ట్రస్ట్‌కు ముంబై వాస్తవ్యులు డాక్టర్ రామ్ చంద్ర పద్మావర్ దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని ఆదివారం అందజేశారు. ముందుగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు నాగిరెడ్డి మండపంలో శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేసి, అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు చేశారు.

## వార్త కథనానికి స్పందన

**ఉపాధి కూలీ డబ్బులు రికవరీ**

చందుర్తి, ప్రభాతవార్త.




చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామానికి చెందిన కర్ల నర్సయ్య ఉపాధి హామీ పనుల్లో భాగంగా రూ.9235 కూలీ డబ్బులు రావాల్సి ఉండగా 'పని చేసింది ఒకరు... డబ్బులు జమయింది మరొకరి ఖాతాలో' అనే కథనం వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషనల్‌లో ఈ నెల 23వ తేదీన వార్త ప్రచురణ కాగా, అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎపిడి నర్సింహులు బుధవారం విచారణ చేపట్టి డబ్బులను రికవరీ చేసినట్లు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నటరాజ్ తెలిపారు. లింగంపేట గ్రామానికి చెందిన కర్ల నర్సయ్య డబ్బులు రుద్రంగి గ్రామానికి చెందిన ఇదే పేరు నర్సయ్యపై జమాయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఒ రాజయ్య పాల్గొన్నారు.

## శ్మశాన వాటికకు దారేది

**- దారికి తాళం వేసిన రైతు**

కొనరావుపేట, ప్రభాతవార్త.
మండలంలోని మల్కాపేటలో గల శ్మశాన వాటికకు వెళ్లే దారిని కొందరు రైతులు మూసివేశారు. శ్మశాన వాటికకు వెళ్లే దారి కోసం తమ భూమిని ఇచ్చామని, అయితే తమకు ఎలాంటి పరిహారం అందలేదని ఆరోపిస్తూ కొంత మంది రైతులు శ్మశాన వాటికకు వెళ్లే దారిలో గేటు ఏర్పాటు చేసి, దానికి తాళం వేశారు. దీంతో ప్రభుత్వం వెంటనే శ్మశాన వాటికకు వెళ్లే దారి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# అన్నా అంటే నేనున్నా అంటున్న శ్రీనుబాబు

**- నియోజకవర్గం ప్రజల వెన్నంటి ఉంటూ సమస్యలు పరిష్కారం**

**- అన్నకు అండగా నిలుస్తున్న తమ్ముడు**

మంథని - ప్రభాతవార్త



కష్టాల్లో సంతోషాల్లో అన్నకు తోడుగా ఉంటూ అవసరమైతే అన్ని తానై నడిపిస్తూ నియోజకవర్గం ప్రజలు అన్నా అంటే నేనున్నా అంటూ వారి వద్దకు వెళ్లి వారి సమస్యలను అన్న దృష్టిలో ఉంచి వాటిని సత్వర పరిష్కారం చేస్తూ అన్నకు తగ్గ తమ్ముడిగా ఒక మిత్రునిగా చేదోడు వాదోడుగా ఉంటూ నిత్యం ప్రజాపాలనలో బిజీగా ఉంటున్న అన్న అందుబాటులో లేని లోటు తీరుస్తూ ప్రజల నోట్లో నాలుకలా నిలిచిపోయిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు. మంథని నియోజవర్గం నుండి 5సారు్ల శాసనసభ్యునిగా శ్రీధర్‌బాబు ఎన్నిక కావటం వెనుక తమ్ముడు శ్రీనుబాబు కీలక భూమిక పోషించాడన్నది జగమెరిగిన సత్యం. అదేవిధంగా అధికారం కోల్పోన సమయంలో కూడ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ధైర్యాన్ని ఇస్తూ పార్టీని కాపాడుకోవటంలో కీలక పాత్ర పోషించాడు శ్రీనుబాబు. శ్రీనుబాబుకు నియోజవర్గంలో యువత ఫాలో యింగ్ ఎక్కువగా ఉండటం తో గత అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీనుబాబు నియోజక ˆవర్గంలో సుడిగాలిలా తిరు గుతూ అన్ని వర్గాల వారిని ఏకంచేస్తూ ముఖ్యంగా యువతకు మార్గదర్శకంగా నిలుస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువతకు ఉపాది దొరుకుందని వారిలో భరోసా నింపటంలో శ్రీనుబాబు సక్సెస్ అయ్యాకు. ఎన్నికల సమయంలో తెరముందు శ్రీదర ్ బాబు ఉన్నను తెరవెనుక ఉండి మంత్రాంగం అంతా శ్రీనుబాబు నడిపించాడని అనటంలో ఏలాంటి సందేహం లేదు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావటంతో పాటు మంథని నుండి అధిక మోజార్టీతో గెలిచిన శ్రీధర్‌బాబు రాష్ట్ర క్యాబినేట్‌లో కీలక మంత్రిత్వ శాఖలను తీసుకోవటంతో నియోజకవర్గం అబివృద్దిలో శరవేగంగా ముందుకు సాగుతుంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వంలో కీలక భాద్యతలను నిర్వహిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రి తరవాత రెండవ స్ధానంలో కొనసాగటంతో రాష్టానికి అనేక లక్షల కోట్ల పెట్టుబడులు సాధించటంతో పాటు అనేక పరిశ్రమల నెలకొల్పటంతో బిజిగా ఉన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గం ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా వారికి అందుబాటులో ఉంటూ శ్రీనుబాబు వారి సమస్యలను అన్న మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లటంతో పాటు వాటిని పరిష్కరించే విధంగా చూస్తు్న్నారు. అదేవిధంగా మంత్రిగా శ్రీధర్‌బాబు ప్రభుత్వ నిర్వాహనలో బిజీగా ఉంటున ్న తరుణంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని ముందుకు నడిపించటంతో తనవంతుగా ప్రత్యేక చొరవ చూపుతున్నారు. దీనిలో భాగంగా నియోజక వర్గంలోని అన్ని మండలాల వారీగా యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ పార్టీని ఏకతాటిపైకి తీసుకవచ్చారు. రానున ్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలు గెలిచే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలను ఎన్నికల యుద్దానికి తయారు చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టుతున్న అభివృద్దిసంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల వద్దకు చేరవేసేలా కార్యకర్తలు పనిచేయాలని ఆయన కార్యకర్తలకు సూచనలు



చేశారు. ప్రభుత్వం ఆరుగ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్న తీరును కూడ వివరించాలని ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీ, రూ.500 గ్యాస్ సబ్సీడీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ మొదలైన పథకాలను క్షేత్రస్థాయిలోకి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త తీసుకెళ్లే విదంగా అదేవిధంగా మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్‌బాబు చేస్తున్న అభివృద్ధి పనులను చేపట్టే బోయే అభివృద్ధి పనులను గ్రామ గ్రామాంలో తెలియజేయాలని శ్రీనుబాబు కార్యకర్తలకు ఉపదేశం చేస్తున్నారు. అదేవిధంగా ప్రతివారంలో రెండు రోజుల పాటు శ్రీనుబాబు నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలు ఆనారోగ్యంతో ఆసుపత్రుల్లో ఉన్నవారిని పరామార్శిస్తూ వారికి వైద్యసహాయం కోసం ఆసుపత్రిలోని వైద్యులతో మాట్లాడి వారికి అండగా నిలుస్తున్నాడు. అదేవిదంగా మంత్రి శ్రీధర్‌బాబు వెళ్లలేని కార్యక్రమాలకు శ్రీనుబాబు వెళ్లి కార్యకర్తలకు భరోసా ఇస్తునా ్నరు. మంథని నియోజకవర్గం ప్రజలకు రెండు కళ్లలా ఉన్న దుద్దిళ్ల సోదరులను నియోజవర్గం ప్రజలు కంటికి రెప్పలా కాపాడుకోవటానికి సిద్దంగా ఉన్నారు. దివంగత మహానేత దుద్దిళ్ల శ్రీపాదరావు మూడుసార్లు ఎమ్మెల్యేగా స్పీకర్‌గా ఉండి నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగా అదే ఒరవడిలో శ్రీధర్‌బాబు 5సార్లు ఎమ్మెల్యేగా 2సార్లు మంత్రిగా మరింత అభివృద్ధి చేశారు. అదేవిధంగా రాబోయే కాలంలో శ్రీనుబాబును కూడ ప్రజా ప్రతినిధిగా చూడాలని నియోజకవర్గం ప్రజల ఆకాంక్ష తో పాటు చిరకాల

# ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- సిఐటియు జిల్లాకమిటి సభ్యుడు గణేష్**

మంథని - ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలతో పాటు న్యాయబద్దమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న సిఎండి కార్యాలయాన్ని మున్సిపల్ కార్మికులతో ముట్టడించనున్నట్లు సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ తెలిపారు. బుధవారం మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కా ంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి పర్మినెంట్ చేయాలని అదేవిదంగా ఎన్నికల సమయంలో మున్సిపల్ కార్మికుల ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వచ్చి పదిమాసాలు గడుస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ఏలాంటి సానుకూల నిర్ణయం తీసుకోకపోవటం భాదకర మన్నారు. కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకోసం ఈనెల 25న చేపట్టే ఛలో హైదరాబాద్‌ను కార్మికులందరు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో



కార్మికులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య,ఎడ్లపల్లి రాజయ్య, పోచమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# జిఎం కమిటీ మెంబర్‌గా రామారావు ఎంపిక

రామగిరి-ప్రభాతవార్త

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్జీ-3 ఏరియాలో ఐఎన్‌టీయూసి యూనియన్ గెలుపొందడం జరిగింది.దీనిలో భాగంగా ఓసిపి-2 లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎల్లంకి రామారావు యూనియన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ గెలుపులో కీలక పాత్ర పోషించారు.ఇటీవలే యూనియన్ సెక్రెటరి జనరల్ జనక్ ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ కోట రవిందర్ రెడ్డి ఆద్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచనల మేరకు నియమించిన జీఎం నూతన కమిటీలో జీఎం కమిటి మెంబర్ గా రామారావును నియమించారు.వీరితో పాటు మిగతా సభ్యులను ఆర్జీ-3,ఏపిఏ జీఎంలు సుధాకర్ రావు,నాగేశ్వర్ రావు ఇతర అధికారులతో పరిచయం చేశారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు ఆశిస్సులు,సహకారంతో సింగరేణి అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలియజేశారు.తన నియామాకానికి సహకరించిన కనీస వేతనాల కమిటి చైర్మన్ జనక్ ప్రసాద్,కోట రవిందర్ రెడ్డికి,వివిధ కమిటి సభ్యులకు,ఐఎన్‌టీయూసి నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మంథని వార్త

## మత్సకారుల సమస్యలను పరిష్కరించండి

**- మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇచ్చిన క్రాంతి**

మంథని - ప్రభాతవార్త



మత్సకారుల సమస్యలను పరిష్కరించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతూ మంథని మత్సపారిశ్రామిక సహాకార సంఘం అధ్యక్షుడు, జిల్లా డైరక్టర్ పోతరవేణి క్రాంతికుమార్ బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు చాంబర్‌లో కలసిన క్రాంతికుమార్ మత్సకారుల సమస్యలను వివరించారు. అదేవిధంగా సీడ్ చేపపిల్లల విషయంలో జరిగిన అన్యాయం విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లాడు. కాగా మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించి మత్సకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామ ఇచ్చారని క్రాంతికుమార్ తెలిపారు.

## మైత్రీ ఆటోయూనియన్ జెఏసి అధ్యక్షునిగా జంజర్ల రమేష్

మంథని - ప్రభాతవార్త



మంథని మండల మైత్రీ ఆటో యూనియన్ ఓనర్ ్స డ్రైవర్స్ ఆధ్వర్వంలో జేఏసి ఏర్పాటు చేశారు. ఈ జెఏసి అధ్యక్షునిగా జంజర్ల రమేష్, ఉపాధ్యక్షునిగా జడల రాము, ప్రదానకార్యదర్శిగా తుంగల రాజు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఎస్కే గౌస్, కోశాధికారిగా దూడపాకరాజు, అధికార ప్రతినిధిగా గువ్వల పురుషోత్తం, కార్యదర్శిగా వేల్పుల సాగర్, సహాయ కార్యదర్శిగా తిక్క సాగర్, ముఖ్య సలహాదారునిగా బిడికెల శ్యామ్ ఎన్నికైనారు. ఈ ఎన్నికలకు మాజీ అధ్యక్షుడు గడిపెల్లి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.

## వార్త కథనానికి స్పందించిన అధికారులు ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అనే వార్త కథనానికి అధికారులు స్పందించారు

రామగిరి-ప్రభాతవార్త



ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ అనే శీర్షిక ఈనెల 21న వార్త దినపత్రిక లో ప్రచురితమైన వార్త కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు.రామగిరి మండలం పన్నూరు గ్రామం లోని ఒకటో వార్డులో ప్రమాదకరంగా ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను మండల విద్యుత్ ఏఈ మహెందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ట్రాన్స్ ఫార్మర్ కిందికి ఉండడంతో ప్రమాదం పొంచి ఉందని గమనించి త్వరలోనే అట్టి ట్రాన్స్‌ఫార్మర్ మరింత ఎత్తులో అమర్చే విధంగా చర్యలు తీసుకుంటామని,అదేవిధంగా ప్రజలకు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే త్వరితగతిన పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.ప్రజల సమస్యలను తెలుసుకోని అధికారుల దృష్టికి తీసుకెళ్ళినందుకు వార్త రిపోర్టర్ ను పన్నూరు ప్రజలు అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని గుంపుల, రూపు నారాయణ పేట, పోత్కపల్లి, ఓదెల గ్రామాలలో బుధవారం సింగిల్ విండో, ఐకెపి సెంటర్లను మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో రైతులను ధాన్యం కటింగ్ ల పేరుతో మోసం చేసే పద్ధతి ఉండేదని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ధాన్యం కటింగ్ లేకుండా చేయడమే నా బాధ్యత అని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మే అంతవరకే రైతుల బాధ్యతగా ఉంటారని, అనంతరం పూర్తిగా సంబంధిత అధికారుల బాధ్యత వహించాలని, రైతులకు ఎలాంటి అక్రమాలు, అన్యాయం జరిగిన తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రైతులకు ఏ మాత్రం అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, రైతు ప్రభుత్వంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏ మాత్రం అన్యాయం జరిగిన రైతుల పక్షాన ముందు నిలబడతానని రైతులకు భరోసా ఇచ్చారు. సన్న వడ్లకు ఖచ్చితంగా క్వింటాల్ కు రూ. 500 బోనస్ డబ్బులు వస్తాయని, ఏ మాత్రం అనుమానం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి. యాకన్న, ఎంపిడివో జి. తిరుపతి, ఏవో భాస్కర్, ఏపిఎం లతా మంగేశ్వరి, సిఐ అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, చీకట్ల మొండయ్య, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, నీర్ల శ్రీనివాస్, తిప్పారపు శారద సంపత్, సింగిల్ విండో డైరెక్టర్లు చింతం కుమారస్వామి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, కట్కూరి సమ్మిరెడ్డి, నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, గోపతి సదానందం, తీర్థాల వీరయ్య, నాగపురి రవి, గడిగొప్పుల సంతోష్, మంద కొమురయ్య, రావల్లి రాజయ్య, కొండ్ర లక్ష్మణ్, మీనుగు సంతోష్, అప్పని కుమారస్వామి, గడిగొప్పుల నరేష్, చెరుకు మహేష్, రాచర్ల ఓదెలు, రాచర్ల రమేష్, రేగుల సదానందం, రాచర్ల ప్రభాకర్, పలు శాఖల అధికారులు, వివిధ గ్రామ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాపాక ప్రవీణ్

మానకొండూర్, ప్రభాతవార్త :



సహాయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడిగా మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక ప్రవీణ్, జిల్లా కార్యదర్శిగా శంషాబాద్ గ్రామానికి చెందిన బాకారపు కుమారస్వామిని నియమించినట్లు సహాయఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టంకరి శివప్రసాద్‌యాదవ్ తెలిపారు. సహాయఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా 4రాష్ట్రాల్లో ఎవరు రక్తం లేకుండా మృతిచెందవద్దని మంచి సంకల్పంతో ప్రారంభించిన ఎన్నో వేలమందికి రక్త, తెల్లరక్త కణాల దానాలు, ప్లాస్మా దానాలు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఫౌండేషన్‌లో తమను సభ్యులుగా నియమించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

## రూ.1.20లక్షలతో డ్రైనేజీ కాలువ నిర్మాణం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వేగురుపల్లి గ్రామంలో బుధవారం మండల పరిషత్ నిధుల ద్వారా మంజూరైన రూ.1.20 లక్షలతో డ్రైనేజీ కాలువ నిర్మాణం కోసం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, మండల మల్లారెడ్డి, పైడిమల్ల తిరుపతిగౌడ్, మండల సంపత్‌రెడ్డి, పడాల చక్రవర్తిగౌడ్, దాసరి శంకర్, జంగా మల్లారెడ్డి, జంగా లింగారెడ్డి, కొత్త మల్లేశం, ఇనుగొండ సంపత్‌రెడ్డి, పబ్బతి నారాయణరెడ్డి, దాసరి రాజు, కొల్లూరు స్వామి, బొంగాని స్వామిగౌడ్, కనుకుంట్ల రామస్వామి, కనుకుంట శంకర్, నందికొండ రామ్‌రెడ్డి, బందారి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

జమ్మికుంట(హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ ముందుకు సాగాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, మున్సిపల్ కమిషనర్ ఎస్. సమ్మయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గందె రాధిక మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కోటి మహిళలు కోటీశ్వరులు అనే కార్యక్రమం ఏర్పాటు చేసిందని, అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కింద వెంకటేశ్వర సమాఖ్యలోని శ్రీ సాయి సంఘ సభ్యులు గ్రూప్ గా ఏర్పాటు అయి శ్రీ సాయి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, క్యాంటీన్ వంటి గ్రూప్ యూనిట్లు, ఇండివిజ్యువల్ యూనిట్ లను ఏర్పాటు చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఇతరులకు ఉపాధి కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, తోట రాజేంద్ర ప్రసాద్, తొగరు సదానందం, ముక్క రమేష్, కల్లెపల్లి రమాదేవి, మారేపల్లి సుశీల, కేశిరెడ్డి లావణ్య, మెప్మా డిఎంసి శ్రీవాణి, ఇంచార్జీ టిఎంసి మల్లీశ్వరి, స్త్రీనిధి ఆర్ఎం మదార్, మేనేజర్ అనిల్, సిఎల్ ఆర్పీలు రమ, స్వరూప, ఆర్పీలు, పట్టణ సమాఖ్య ఓబి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నిరుద్యోగ పట్టభద్రులకు అండగా నిలుస్తా...

మల్యాల, ప్రభాత వార్త:



నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచి నిరుద్యోగ భృతి కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన బిఎన్ రావు ఫౌండేషన్ అధినేత ప్రముఖ వైద్యులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బి. నరేందర్ రావు అన్నారు. బుధవారం మల్యాల మండలం తన స్వగ్రామమైన నూకపల్లిలో పట్టభద్రుల ఓటర్ నమోదు ఫారాలపై అవగాహన కల్పించారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. తాను ఈసారి ఎమ్మెల్సీ బరిలో ఉంటున్నందున నిరుద్యోగ యువతకు వెన్నంటి ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అంతేకాకుండా ప్రతినెల నిరుద్యోగ భృతిని అందించేందుకు పాటుపడతానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కేశోరాం మాజీ సీనియర్ ప్రెసిడెంట్ కేసీ జైన్ మృతి

**- దత్తత గ్రామాల్లో ఆయన జ్ఞాపకాలు మరువలేనివి**

పాలకుర్తి, ప్రభాత వార్త:

కేశోరాం సిమెంట్ కర్మాగారం మాజీ సీనియర్ ప్రెసిడెంట్ కేసీ జైన్ బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. కేశోరాం అంటేనే కేసీ జైన్ అన్న అంతాస్థాయికి కంపెనీని తీసుకెళ్ళారు. బిర్లా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ లో ఒక ఉద్యోగిగా కాకుండా ఒక కుటుంబ సభ్యునిగా చేసి జైన్ తనదైన ముద్ర వేసుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ, సామాజిక, వ్యాపార, వాణిజ్య రంగాలలో కేసీజైన్ అందరికి సుపరిచితుడు. కంపెనీ దత్తత గ్రామాల్లో ఆయన కేసీ జైన్ గా కాకుండా ఒక దేవునిగా గుర్తింపు పొందారు. దత్తత గ్రామాల్లో ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయన వేలాది దేవాలయాలను నిర్మించడమే కాకుండా తన వంతుగా అధ్యాత్మిక కార్యక్రమాలకు చేయూతనిచ్చారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ఏకైక ప్రైవేట్ కంపెనీ కేశోరాం సిమెంట్ ద్వారా అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించారు. జిల్లాలో ఉన్న రాజకీయ నాయకులకు ఎన్నికలు వచ్చినప్పుడు ఆయన ఒక దిక్సూచిగా కనపడిన సందర్భాలు లేకపోలేదు. అనారోగ్యంతో హైదరాబాద్ లో మృతి చెందడం పట్ల సర్వత్రా విషాదం వ్యక్తం అవుతుంది. గురువారం ఉదయం కంపెనీలో ఆయన గౌరవార్థం ఒక సమావేశాన్ని నిర్వహించేందుకు కంపెనీ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.



## ఓపెన్ హౌస్ ద్వారా పిల్లలకు అయుధాల పై అవగాహన

ఓదెల, ప్రభాత వార్త:

మైత్రి వారాన్ని పురస్కరించుకోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో బుధవారం పిల్లలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా ఆయుధాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ జి. అశోక్ రెడ్డి స్థానిక వశిష్ట పాఠశాలలో చదువుతున్న పిల్లలకు పోలీసులు వినియోగించే తుపాకీ పనిచేసే విధానాన్ని దాని ఆవశ్యకతను విడమర్చి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచేందుకు నిర్ణయం తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై యాజమాన్యం తొందరగా నిర్ణయం తీసుకొని అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి ఆర్జీ 1 సెక్టార్ వన్ పరిధిలోని ఇ, ఎఫ్‌జోన్‌లలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను కలిసి అనంతరం మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి మేరకు గుర్తింపు సంఘం ఏఐటియుసి చేసిన కృషి వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా ఐదు వేల రూపాయలు ఇప్పించడం జరిగిందని ఆయన అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం పోరాటాలు చేస్తుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, రాబోయే కాలంలో



సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి నిర్వహించే పోరాటాలకు కాంట్రాక్టు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు కార్మికులు సుధాకర్ రెడ్డి, మంగ, సుజాత, సుశీల, మధు, ప్రసాద్ తదితరులున్నారు.

### మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన నూతన నియామకులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ ఎడిఈగా సింధూర్ శర్మ ఎడిఈ టెక్నికల్‌గా నూతనంగా నియామకం అయిన హరీష్ ఏఈ టౌన్ వన్ సతీష్ ఏఈ రాయికల్ నవీన్ నూతనంగా నియామకం కాగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# రైతులు పండించిన ప్రతి గింజనూ కొంటాం...

### -మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాణ స్పష్టం చేశారు. బుధవారం తిమ్మాపూర్ మండలంలోని,రామకృష్ణ కాలనీ,నుస్తూలాపూర్ ,బాలయ్యపల్లి, మొగిలిపాలెం,పొలంపల్లి, నర్సింగపూర్, మల్లాపూర్, మన్నెంపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొంటుందన్నారు.ధాన్యాం కొనుగోళ్ల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని,ఈ విషయంలో ధీమాగా ఉండాలన్నారు.గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడిందని,తరుగుపేరిట రైతులను నట్టేటముంచిందని ఆయన విమర్శించారు.ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటే చేయడంలో విఫలమైందని దుష్ప్రచారం చేసున్నారని ఆయన ఆరోపించారు.ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,అందులో భాగంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసిందని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోళ్ల కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని,ఎట్టి పరిస్థితుల్లో దళారులకు అమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,కాంగ్రెస్ నాయకులుతుమ్మనపల్లి శ్రీనివాసరావు,మాచర్ల అంజయ్యగౌడ్,ఆశిక్ పాషా,గంకిడి లక్ష్మారెడ్డి,కుంట రాజేందర్ రెడ్డి,బండారి రమేష్,ఎస్ కొండల్ రావు,పోలు రాము,పోలు రమేష్ ,గడ్డం రమేష్,అలువాల కుమార్,కొత్త రాజీరెడ్డి,సిహెచ్ రవి,లింగయ్య,చిట్టి బాబు,సంపత్,మల్లేశం,యాదయ్య తదితరులుపాల్గొన్నారు.



# పెండింగ్ పిఎంఎఫ్ ఎం ఈ రుణాల మంజూరు త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలో ఆహార శుద్ధి యూనిట్ల ఏర్పాటుకు ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆప్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటఖర్ప్రైజస్ క్రింద మంజూరైన రుణాలు బ్యాంకర్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయంలో మిని సమావేశ మందిరంలో పిఎంఎఫ్ఎంఈ పై సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మన జిల్లాలో పిఎంఎఫ్ఎంఈ సంబంధించి 272 యూనిట్ల ఏర్పాటు రుణాలు మంజూరు చేయగా 214 యూనిట్ల రుణాలు పూర్తి చేశామని తెలిపారు. 2023-24 సంవత్సరం బ్యాంకుల దగ్గర పెండింగ్ ఉన్న 73 దరఖాస్తులను పరిశీలించి త్వరగా అర్హత ప్రకారం రుణాల మంజూరు ప్రకియ పూర్తి చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లలో మరో 16శుద్ధి యూనిట్లు ఏర్పాటుకు మంజూరు చేసిన రుణాలు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు.గత 3 సంవత్సరాలుగా రుణాలు మంజూరు చేసి సరైన డాక్యుమెంట్లు ఫైల్ చేయాని కారణంగా 42 దరఖాస్తులు తిరస్కరించమని బ్యాంకర్లు తెలిపారు.నూతనంగా దరఖాస్తు చేసుకోవడానికి సహకరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డివో శేషాద్రి, ఎల్డీఎం మల్లికార్జున్, ఇన్చార్జి జిఎం భారతి, స్టేట్ప్రాజేక్టు మేనేజర్ దివ్య శ్రీ డిఆర్పి వెంకటేష్ అదికారులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా రంగానికి సిఎం బడ్జెట్‌లో అధిక కేటాయింపులు

### - క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

క్రీడా రంగానికి బడ్జెట్‌లో సిఎం అధిక నిధులు కేటాయించారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు. మండలంలోని భూపతిపూర్ మహాత్మ జ్యోతి బాపూలే విద్యాలయంలో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యాలయాల అండర్ 17 ఇయర్స్ క్రీడోత్సవాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రన్నింగ్, షాట్ పుట్, కబడ్డీ, ఖోఖో, చెస్, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ధైర్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని, క్రీడాకారులు నైపుణ్యతపై దృష్టి పెట్టి రాణించాలని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి బడ్జెట్‌లో అధిక నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగానే సిఎం కప్ 2024 నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఒలంపిక్స్‌లో అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని క్రీడారంగంలో చాటేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని చెప్పారు. సుల్తానాబాద్ మండలం క్రీడలకు పుట్టినిల్లు అని, ఇలాంటి ప్రాంతంలో ఎంజెపి విద్యాలయాల ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడత్సవాలను నిర్వహించడం అభినందనీయమని, తమకెంతో గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యేను ప్రిన్సిపల్ రాజేశం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేశం, ఎంజెపి విద్యాలయాల జిల్లా కన్వీనర్ మణిదీప్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, జానీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు గీసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు చిత్ర పటాన్ని ఆయనకు బహుకరించారు. పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.






# చదవాలి..రాయాలి.. నిత్యం సాధన చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### - గీతనగర్ పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

విద్యార్థులు నిత్యం తమ పాఠ్యాంశాలు చదువుతూ,రాస్తూ సాధన చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సూచించారు.బుధవారం రాజన్న



సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతనగర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం పరీక్ష కోసం విద్యార్థులు చదువుతుండగా పలు అంశా లపై ప్రశ్నలు వేశారు.విద్యార్థులు ప్రశ్నలకు జవాబు తెలిపారు.విద్యార్థుల కోసం సిద్ద చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం ఏఏ వంటకాలు తయారు చేస్తున్నారో తనీఖీ చేశారు. కూరగాయాలు పప్పుతో సాంబారు ఉడికించిన గుడ్డు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఎంత అని అడిగి తెలుసుకున్నారు. మొత్తం 807 మంది చదువుతున్నారని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదుల్లో నిత్యం జరిగే అన్ని పాఠాలకు సంబందించి నోట్స్ తయారు చేసుకోవాలని సూచించారు. రోజు వాటిని చదవడం రాయడంతో వాటిపై పట్టు సాదిస్తారాని పేర్కొన్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### బేగంపేట జెడ్పీహెచ్ఎస్ ను తనిఖీ చేసిన కలెక్టర్

రామగిరి-ప్రభాతవార్త

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగిరి



మండలంలోని బేగంపేట జిల్లా పరషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో స్కావెంజర్ ఏర్పాటు చేసుకున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద నిర్మించిన డైనింగ్ హాల్ వినియోగించక పోవడం గమనించిన కలెక్టర్ దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.డైనింగ్ హాల్ లో ఫ్యాన్,విద్యుత్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

